# పండగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

16లో...


**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

ఏలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా ఈ సంవత్సరపు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల విషయమై గరువారం ఆయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీస్ పరేడ్ మైదానంలో


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 09, ఆగస్టు 2024

16 పేజీలు


వివరాలు 2లో..

# వీడని పీటముడి



**ముందుకు రాని కాంట్రాక్టర్లు**

**చెరువుల్లో చేప పిల్లలు పోయడంలో జాప్యం**

**ఈనెల 13 వరకు టెండర్ల గడువు పొడిగింపు**

**అంచనాలను రూపొందించిన అధికారులు**

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

వర్షాలు బాగానే కురుస్తున్నాయి. భూగర్భ నీటిమట్టం పెరిగింది. చెరువుల్లో, బావుల్లో నీరు వచ్చి చేరింది. గత మాసంలో చెరువుల్లో నీటిమట్టం ఆశించిన స్థాయిలో లేదు. గత నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో నీటి మట్టం పెరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కూడా నిండింది. ఎడమ కాలువకు నీరు విడుదల చేసిన సంగతి తెలిసిందే. శ్రావణమాసంలో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరో రెండు మూడు నెలలు వర్షాలు కురవనున్నందున చెరువులు, బావులు, ప్రాజెక్టుల్లో నీటిమట్టం మరింత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో చెరువుల్లో చేప పిల్లలను పోసేందుకు అనువైన సమయం, ముందు ముందు చెరువుల్లో వర్షాలకు నీరు మరింత పెరిగే అవకాశం ఉన్నందున మత్స్య సొసైటీ సభ్యులు చెరువుల్లో చేపలు పోసేందుకు తాపత్రయ పడుతున్నారు. సకాలంలో చేపల పిల్లలను పోస్తే మంచి చేపలు చేపలు సమృద్ధిగా లభిస్తాయి. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో చెరువుల్లో చేప పిల్లల పోయడం జాప్యం జరుగుతుందని మత్స్య సొసైటీ సభ్యులు అంటున్నారు. ఇప్పటికే అధికారులు రెండుసార్లు టెండర్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని తెలుస్తుంది. ఈ క్రమంలో చేప పిల్లల పంపిణీపై ఎడతెగని జాప్యం జరుగుతుంది. అదును దాటుతుండడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు మాత్రం కాంట్రాక్టర్లను ముందుకు రావాలని కోరుతున్నప్పటికీ ఎవరు వచ్చే పరిస్థితి కనిపంచక రెండుసార్లు టెండర్లు వేసి ఫలితం లేకుండా పోయింది. గత ప్రభుత్వము ఆగస్టు మాసంలోనే చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేపల పెంపకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత మాసంలో

9వ పేజీలో



# విద్యుత్ నియంత్రికల సామాగ్రి దొంగల అరెస్ట్

**రూ.9లక్షల నగదు, కారు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్‌చంద్రపవార్**

*మిర్యాలగూడ, అగస్టు 8 ప్రభాతవార్త*

వ్యవసాయ అవసరాల కొరకు జిల్లా లోని పలు ప్రాంతాల్లో రైతుల పొలాల వద్ద ఏర్పాటు చేసుకున్న విద్యుత్ నియంత్రికలను లక్ష్యంగా చేసుకొనివాటినిలోని కాపర్‌కాయిల్స్, అయిల్ తదితర సామాగ్రిని దొంగతనం చేసే ముఠాను గుట్టురట్టు చేసి అరెస్ట్ చేసినట్లు జిల్లా పోలీస్ అధికారిశరత్‌చంద్రపవార్ తెలిపారు. గురువారం అయన తెలిపిన వివరాల ప్రకారం వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి తన సిబ్బందితో కలిసి ఈనెల 8నఅర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నర్సాపూర్‌రోడ్డులోని రైల్వేట్రాక్ వద్ద అగి ఉన్న తెలుపు రంగు కారును, అందులో ఐదుగురు వ్యక్తులను గుర్తించగావారు పోలీసులను చూసి అనుమానా స్పదంగా ప్రవర్తించగా వారిపై అను మానం కలిగిన పోలీసులు వారిని విచారించగా

# మిషన్ పరివర్తన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**




2లో...

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9 నుండి 14 వరకు ఆయా శాఖల ద్వారా విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహించే ందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన ఈ విషయమై జిల్లా ఎస్పీ శరత్

# చెరువులకు చేరని..... సాగర్ నీరు



**ఫీడర్ ఛానల్ లేక చెరువులు నింపడంలో తీవ్ర జాప్యం**

**మైదానంలా కనిపిస్తున్న చెరువులు**

*నేరేడుచర్ల ఆగష్టు 8 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లోకి సమృద్ధిగా నీరు చేరి గేట్లు ఎత్తినప్పటికీ ఆయకట్టు పరిధిలోని చెరువుల్లో నీరురాక మైదానంలా కనిపిస్తు న్నాయి. ఈ సంవత్సరం సాగర్‌ఎడమ కాలువ పరిధిలో భారీ వర్షాలు కురవకపోవడం, అడపా దడపా కురిసిన వర్షాలకు ముసురుకు వరదలు రాక చెరువు ల్లోకి నీరు రాలేదు. ఇప్పటికే

8లో..

# స్వచ్ఛదనం-పచ్చదనంలో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ



మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ

16లో...

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

స్వచ్ఛదనం-పచ్ఛదం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా

# వీడని పీట ముడి

మొదటి పేజి తరువాయి :

మాసంలో మత్స్యశాఖ అధికారులు రెండుసార్లు టెండర్లను పిలిచి ఎవరు ముందుకు రాకపోవడంతో వదిలేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎంతోమంది మత్స్య కార్మికులు చేపల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. జాప్యం జరుగుతుండడంతో ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో చెరువుల్లో చేప పిల్లలను వదిలేందుకు మత్స్యశాఖ అధికారులు ప్రణాళికను రూపొందించారు. కాంట్రాక్టర్లు ముందుకు వస్తే వెంటనే ప్రనాళికను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2431 చెరువులను ఎంపిక చేశారు. ఈ చెరువుల్లో 12.12 కోట్ల చేప పిల్లలు వదిలేందుకు మత్స్యశాఖ అధికారులు నిర్ణయించారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో గడువును ఈనెల 13 వరకు పెంచారు. గతంలో కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్లకు బిల్లులు ప్రభుత్వము బకాయి పెట్టడంతో ఈసారి చెరువుల్లో చేప పిల్లల పోసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని పలువురు మత్స్య కార్మికులు అంటున్నారు. టెండర్లలో పాల్గొనాలంటే పెట్టుబడితో కూడుకున్న పని కావడంతో కొందరు ముందుకు రావడం లేదు. గతంలో కాంట్రాక్ట్‌కు తీసుకున్న వారు బిల్లులు బాకియి పడటంతో వెనుకంజ వేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 156 మత్స్య సంఘాలు ఉండగా 15,366 మంది సభ్యులు ఉన్నారు. 620 చెరువులు ఉండగా 3.41 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో వదలాల్సి ఉంది. అధికారులు అంచనాలను రూపొందించారు. ఎంత ఖర్చవుతుందో ప్రణాళికను సిద్ధం చేశారు. నల్లగొండ జిల్లాలో 249 మత్స్య సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల్లో 27 వేల మంది సభ్యులు ఉన్నారు. 1163 చెరువులు ఉండగా ఆయా చెరువుల్లో ఆరు కోట్ల చేప పిల్లలను వదలాల్సి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 187 మధ్య సంఘాలు ఉన్నాయి. వీటిల్లో పదివేల మంది సభ్యులు ఉండగా 658 చెరువులు ఉన్నాయి. ఆయా చెరువుల్లో 2.71 కోట్ల చేప పిల్లలను వదలాల్సి ఉంది. ఈ మేరకు అధికారులు అంచనాలను రూపొందించి కార్యక్రమం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నారు. ఈనెల 13న మరోసారి టెండర్‌లలో భాగంగా కాంట్రాక్టర్‌లను ఖరారు చేసి చేప పిల్లలను పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 592 చేపల సంఘాలు ఉండగా 52,366 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా మీనాల వేటపై ఆధారపడి ఉన్నారు. వర్షాలకు చెరువుల్లో మట్టి చేరుతుంది. దీంతో మీనాలకు ఆహారం లభిస్తుంది. జాప్యం చేస్తే మీనాల ఎదుగుదలకు ఇబ్బంది కలుగుతుంది. అధికారులు అంతా సిద్ధం చేసినప్పటికీ కాంట్రాక్టర్లే వెనకడుగు వేస్తున్నారు. దీంతో మత్స్య కార్మికులు ఆవేదన చెందుతున్నారు. సకాలంలో చేప పిల్లలను జల వనరుల్లో పోయకపోతే నష్టాలు వచ్చే ప్రమాదం ఉందని వాపోతున్నారు. గ్రామాల్లో మత్స్య కార్మికులు చేపల పెంపకంపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్న నేపథ్యంలో జరుగుతున్న జాప్యం వారిని ఆందోళన గురిచేస్తుంది. ఈనెల 13న టెండర్లను ఖరారు చేయించి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చేలా చూసి చెరువుల్లో చేప పిల్లలను వదిలేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రత్నామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సి వస్తుందని మత్స్య కార్మికులు పేర్కొంటున్నారు.

# మిషన్ పరివర్తన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి :

శరత్ చంద్ర పవార్‌తో కలిసి జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 9న సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ పరివర్తన్ (మత్తు మందులు లేని నల్గొండ) కార్యక్రమం కింద మత్తు పదార్థాల వల్ల ప్రత్యేకించి గంజాయి వల్ల కలిగే దుష్పలితాలు తదితర అంశాలపై గోడ పత్రిక ఆవిష్కరణ ఉంటుందని అంతేకాక మీడియా ప్రతినిధులకు ఈ అంశంపై అవగాహన సదస్సుతో పాటు ప్రెస్‌మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదే రోజున అన్ని స్థాయిలలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ చిత్రలేఖన,పాటల పోటీలు నిర్వహించాలని ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని డిఇఒను ఆదేశించారు. ఈ నెల 12న ఎక్సైజ్ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మానవహారంతో పాటు ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలలో మిషన్ పరివర్తన్ (మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా) పై విస్తృత ప్రచారం నిర్వహించాలని మైకులు, పోస్టర్లు, వాల్ రైటింగ్, ఫ్లెక్సీల ద్వారా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ నెల 13న వ్యవసాయ శాఖ ద్వారా అన్ని రైతు వేదికలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే యువతను రైతులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించిన వీడియోలను, ఆడియోలను ప్రదర్శించాలని ఇందులో వ్యవసాయ శాఖతో పాటు ఉద్యాన రైతులను సైతం భాగస్వామ్యం చేయాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో వైద్యాధికారులు, ఆశాలు ర్యాలీలు నిర్వహించాలని ఈ ర్యాలీలో ఎక్కువ మంది పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. ఈ నెల 14న అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో పెద్ద ఎత్తున ముగింపు సమావేశం నిర్వహించాలని ఈ సమావేశానికి రాష్ట్ర,రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ



శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలి ఆయన చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా ఆయా పోలీస్ స్టేషన్ల వారిగా కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రత్యేకించి వారం పాటు వివిధ శాఖల ద్వారా జిల్లా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగించేందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయడం జరుగుతుందని అంతేకాక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్ ఛానల్ తదితర అన్ని మాధ్యమాల ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు రోజువారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా విద్యాశాఖ, ఎక్సైజ్, పోలీస్, మున్సిపల్, వ్యవసాయ వైద్య, ఆరోగ్య, ఎస్ఐలు, మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

# మూడవరోజు కొనసాగిన న్యాయవాదుల విధుల బహిష్కరణ, నిరసనలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 8 ప్రభాతవార్త

జనగామ జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులైన అమృతారావు కవితలపై అక్కడి సిఐ తన సిబ్బందితో దౌర్జన్యంగా వ్యవహరించి వారిపై చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర న్యాయవాద జెఏసి పిలుపు మేరకు గురువారం రోజు కూడా స్తానిక న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి అంబేద్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులపై ఇటీవల కాలంలో దాడులు అధికమయ్యాయని ఇవి న్యాయవాద సమాజానికి అత్యంత ప్రమాద సూచికలన్నారు. చట్టాలను గౌరవిస్తూ చట్టప్రకారం వ్యవహరిస్తున్న న్యాయవాదులపై చట్ట ప్రకారం ఎదురొ్కలేక దాడులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. న్యాయవాదులపై దాడికి పాల్పడిన సిఐని, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం కూడా విధుల బహిష్కరణ కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకు వారు వినతిపత్రాలు సమర్పించి తమ విధుల బహిష్కరణకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, చనగాని యాదగిరి, ఎం.ఎస్. రాఘవరావు, ధూళిపాల శ్రీనివాసరావు, కమతం నాగార్జున, వట్టికూటి అంజయ్య, కొట్టు సురేష్, మీసాల అంజయ్య, మద్దుల నాగేశ్వరరావు, మహేష్‌నాయక్, విజికె.మూర్తి, వెంకటేష్ నాయక్, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, చిత్రం విశ్వనాథ్, పాలేటి శ్రీనివాసరావు, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరీషుడికి బంగారుపూత కలిగిన ప్రభ బహూకరణ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ముఖ మండపం కొరకు మెహిదిపట్నంకు చెందిన మనీష్, అపర్ణ దంపతులు సుమారు రూ.3 లక్షల విలువ గల గోల్డ్ కోటింగ్ ప్రభను కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కరరావుకు అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనానికి ముందుగా ఈ ప్రభను అందజేయగా .. దేవస్థాన అధికారులు ప్రత్యేక దర్శనం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనాన్ని అందజేశారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం ఉద్యోగులు చేయూత

గరిడేపల్లి ఆగష్టు 8 ప్రభాతవార్త



నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ పెళ్లికి అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు చేయూతనిచ్చి అండగా నిలిచి ఆదుకున్న సంఘటన గరిడేపల్లి మండలంగారకుంటతండాలో గురువారం జరిగింది. గారకుంటతండాలో గుగులోతు లకపతి చిన్నిల ఏకైక పుత్రిక సింధు పెండ్లి కార్యక్రమానికి గ్రామంలో ఉన్న కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు వారికి తోచినంత సహాయం అందించి ఆ కుటుంబానికి రూ.20 వేల విలువ గల కిరాణ సామాన్లు, 100 కేజీల బియ్యం, ఒక నూనె డబ్బా,కుటుంబ సభ్యులందరికీ పట్టు వస్త్రాలు వారి నివాసానికి వెళ్లి అందజేసి భరోసా కల్పించారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా పేద, ధనిక లేకుండా నిరుపేద విద్యార్థులకు మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. గ్రామంలో ఎటువంటి సహకారం కావాలన్నా తాము అండగా ఉంటామని ప్రభుత్వ ఉద్యోగులు బరోసా కల్పించారు. వాట్సాప్ గ్రూప్‌లో మెసేజ్ చూసి సహాయ సహకారాలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు నిరుపేద కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కవిత, హేమ్లానాయక్, సుదాకర్‌నాయక్, గుగులోతు సందీప్ నాయక్, నరేందర్‌నాయక్, వెంకటరామ్‌నాయక్, బాలునాయక్,బచ్చలకూరి కోటయ్య హుస్సేని, బోడియా నాయక్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

గరిడేపల్లి ఆగష్టు 8 ప్రభాతవార్త





గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించా లని గురువారం గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు సమ్మె చేశారు. ఈ సమ్మెను ఉద్దేశించి సిఐటియు సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె.యాకూబ్ మాట్లాడుతూ జీవో.నెం.51ని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, విధి నిర్వాహణలో మరణించిన కార్మికులకు రూ.10 లక్షలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బిల్ కలెక్టర్, కారోబార్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని, జివోనెం.60 ప్రకారం రూ.19 వేలు ఇవ్వాలని కోరారు. నేరుగా ప్రభుత్వమే కార్మికుల అకౌంట్లలో బిల్లులు చెల్లించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల మండల అధ్యక్షులు కొండ సైదులు, రాజు, ఎర్ర సైదులు, నర్సిరెడ్డి, ముత్తయ్య, ఆర్.వెంకన్న, ఇషాక్, కామమ్మ, సీతమ్మ, నరేష్, వీరబాబు, నాగరాజు, వెంకటయ్య, శ్రావణ్, రాములు, గంగరాజు, నందిపాటి మహేష్ పాల్గొన్నారు.

# 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

సాగర్ పరిసరాల్లో సందడి సందడిగా పర్యాటకులు

సాగర్ జలాశయంలో స్నానాలకు అనుమతి లేదు

సాగర్ సిఐ బిసన్న

**నాగార్జునసాగర్ 08 ప్రభాతవార్త** కృష్ణా నది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై భాగంలోని ప్రాజెక్టులన్నీ పూర్తిస్థాయిలో నిండి ఆయా డ్యాంల గేట్లు ఎత్తడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయం సైతం నిండుకుండలా మారింది. దీంతో గురువారం నాడు మధ్యాహ్న సమయంలో నాగార్జున నాగార్జున సాగర్ ప్రాజెక్టు డ్యాం 26 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువ రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేస్తున్న దృశ్యాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంది. కాగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు 22 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తగా మిగిలిన నాలుగు గేట్లను పది అడుగుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో పాల నురగ లాంటి అద్భుతమైన దృశ్యాలను పర్యాటకులు కనులారా వీక్షిస్తూ తమ చరవాణిలలో తీపి గుర్తులుగా ఈ దృశ్యాలను బంధిస్తున్నారు. తాజా ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయంలో 585.90 అడుగుల నీటిమట్టం నిల్వ ఉంది. ప్రస్తుతం 26 ప్రధాన క్రస్టు గేట్ల ద్వారా 2,25,462 క్యూసెక్కుల వరద నీటిని దిగువ రివర్‌లోకి విడుదల చేస్తున్నామని సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు తెలిపారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో అపారమైన వర్షాలు కురుస్తున్నాయని దీనికి తోడు రిజర్వాయర్లన్నీ పూర్తిస్థాయి నీటిమట్టాలు చేరుకోని అన్ని ప్రాజెక్టులలో క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల



కొనసాగుతుందని దీంతో వచ్చిన నీటిని వచ్చినట్లుగానే సాగర్ డ్యాం ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుండి నీటి విడుదల జరుగుతుందని ఆయన తెలిపారు. ఇక నాగార్జునసాగర్ జలాశయంలో ముఖ్యంగా సమ్మక్క సారక్క పుష్కర ఘాట్ ఆంజనేయ స్వామి పుష్కర ఘాట్, శివాలయం పుష్కర ఘాట్‌తో పాటు మరికొన్ని ముఖ్యమైన పాయింట్లలో జలాశయంలో పర్యాటకులు స్నానాలకు దిగడం స్నానాలు ఆచరించడం నిషేధించామని నాగార్జునసాగర్ సిఐ బిసన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం నీటి ప్రవాహం అత్యధిక వేగంగా ప్రవహిస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకోని పర్యాటకులంతా సహకరించి కృష్ణా నది నీటిలోకి దిగకుండా ఉండాలని సాగర్‌ను సందర్శించే పర్యాటకులకు విజ్ఞప్తి చేశారు. తమ సూచనలు పాటించకుండా ఉండే పర్యాటకులపై పోలీసు శాఖ తగు చర్యలు తీసుకుంటుందన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

: సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్




**బీబీనగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన మామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బీబీనగర్ ఎంపిడిఓ కార్యాలయం ముందు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక దీక్షలు నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు కోసం ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేవారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు లేళ్ల తరబడి తక్కువ వేతనాలతో ఉద్యోగ భద్రత లేక కుటుంబాల గడపక అనేక మంది మరణించారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి కనీస వేతనంగా రూ.26 వేలు అందజేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, గ్రామ పంచాయతీ కార్మిక యూనియన్ సిఐటియు మండల నాయకులు బండారు శ్రీరాములు, మంద యాదగిరి, పాశం బాలయ్య, సిలివేరు రమేష్, బింగి భారతమ్మ, బండి మల్లేశం, పల్లెర్ల పల్లవి, సునిత, ఎరుకల లావణ్య, పొట్ట శోభ, యాకరి లింగం, లక్ష్మీ, పొల్లాల సుధాకర్, పొట్ట మైసమ్మ తదితరులున్నారు.

## విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:



పాఠశాల విద్యార్థులకు విద్య పట్ల నైపుణ్యం పెంపొందించాలని రాష్ట్ర పాఠశాల డైరెక్టర్లు ఈవి నర్సింహ్మారెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రభుత్వం మోడల్ స్కూల్‌గా ఎంపిక చేయడం వలన గురువారం పాఠశాల డైరెక్టర్ నర్సింహ్మారెడ్డి, జాయింట్ డైరెక్టర్ మదన్‌మోహన్, సమగ్ర శిక్షా అభియాన్, జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ, హైదరాబాద్ జోన్ ఆర్‌జేడీ విజయలక్ష్మితో కలిసి పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులతో సమావేశం అయి విద్యార్థులకు విద్యలో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు క్రీడలు, వివిధ కళారంగాలల్లో అభిరుచులు ఏర్పరుచుకునేటట్లు తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణం, టాయిలెట్ల నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## శ్రీహర్ష దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే భగత్

నిడమనూరు, అగస్టు 08, ప్రభాతవార్త:



నిడమనూరు డీసీసీబీ జిల్లా మాజీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య కుమారుడు శ్రీహర్ష దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఏపీ గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌లు హాజరై శ్రీహర్ష చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం నిడమనూరు బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన దశదిన కర్మకు చేకూరి హన్మంతరావు, భిక్ష్యానాయక్, దాసు, జటావత్ రవినాయక్, మురళి, వడ్డె సతీష్‌రెడ్డి, జాల పాపయ్య, విరిగినేని అది నారాయణ, మంగునాయక్, జన్నపాల రమేష్, శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, వింజం శ్రీధర్, చేకూరి వంశీ, చేకూరి సత్యనారాయణ, రాకోల శ్యామ్ తదితరులు హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నేరాలు-దారుణాలు

### మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

చండూరు రూరల్,8ఆగష్టు,(ప్రభాతవార్త:



చండూరు మండలం తాస్కాని గూడెం గ్రామానికి చెందిన పాలకూర ఇంద్రజ(23) పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాస్కాని గూడెం గ్రామానికి చెందిన పాలకూర ఇంద్రజ పిల్లలు కాకపోవడం,భర్త దూరంగా ఉండటంతో మానసికంగా బాధపడుతూ ఈ నెల 7న ఇంట్లో ఉన్న గడ్డి మందుతాగి ఆత్మహత్యకు పాల్పడగా,అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు నల్లగొండ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు.మృతురాలి తల్లి బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చండూరు ఎస్ఐ వెంకన్న తెలిపారు.

### ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

చిలుకూరు, ఆగష్టు 8 ప్రభాతవార్త :



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం బేతవోలు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం వేల్దండ గ్రామానికి చెందిన జిలకర రమేష్ (45) సం,గత 15 సంవత్సరాల క్రితం బార్య పిల్లలను వదిలిపెట్టి చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి వచ్చి జేసిబి డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో రూమ్‌లో ఉరి పెట్టుకున్నారు. ఉదయం ఎంత చేపటికి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చిన ఇంటి ఒనరు కిటికిలో నుంచి చూడగా దూలానికి వేలాడుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందిచారు. హుటాహుటిగా పోలీసులు వచ్చి తలుపులు పగులగొట్టి మృతదేహన్ని పోస్టుమాస్టర్ నిమిత్తం కోదాడ ప్రభుత్వ హాస్పటల్‌కి తరలించారు. కేస్ నమోద్ చేసినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

## ఎస్‌టియు అధ్యక్షునిగా నాగిరెడ్డి అంకిరెడ్డి



చిలుకూరు, ఆగష్టు 8 ప్రభాతవార్త :ఎస్‌టియు మండల అధ్యక్షునిగా చిలుకూరు హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తు న్న నాగిరెడ్డి అంకిరెడ్డిని ఎకగ్రీవంతగా నియమించినట్లు ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదరు ్శలు ఒరుగంటి నాగేశ్వరావు, బందం వేంకటేశ్వర్లు గురువారం విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్‌టియు ముందుంటుందన్నారు. నూతనంగా నియమించబడ్డ నాగిరెడ్డి మాట్లాడుతూ ఎస్‌టియు ఉపాధ్యాయుల సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.నాగిరెడ్డి ఎంపిక పట్ల ఎస్‌టియు జిల్లా మండల నాయకులు గుండు ఆదినారాయణ, పుట్టపాక నరసింహారావు, దొంగరి వీరబాబు, కొండా రామాంజనేయులు, సురగాని లంగయ్య, ముదిగొండ సురేష్, పాయిల శ్రీను పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

కొండమల్లేపల్లి, ఆగష్టు 8 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి పరిధిలోని రాములనిగుండ్ల తండాలో హెల్త్ సూపర్‌వైజర్ రాణి ఆధ్వర్యంలో తండా వాసులకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేకపోతే నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తి ఎకు ్కవ అయి డెంగ్యూ మలేరియా లాంటి రోగాలతో ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాణి, ఎంఎల్‌హెచ్‌పి డా.శివకుమార్, ఏఎన్‌ఎం సునీత, పద్మ, ఆశావర్కర్ రోజి, తండా వాసులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడికి నిరసనగా ర్యాలీ

కోదాడ ప్రభాతవార్త:

జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై దాడి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడలో బార్ అసోసియేషన్ నాయకులు గురువారం స్థానిక కోర్ట్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్ఆర్‌కె మూర్తి మాట్లాడుతూ.. మహిళా న్యాయవాది అని కూడా చూడకుండా పోలీసులు దాడికి పాల్పడడం దారుణం అన్నారు. బాధ్యులైన పోలీసులపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్



అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు కోడూరు వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీధర్, ఎస్‌కే.నాగులపాషా, నవీన్, హేమలత, బాదే దుర్గ, ధనలక్ష్మి, మేకల వెంకట్రావు, వీ.రంగారావు, సిలివేరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కోదాడ ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను సత్వర్మ పరిష్కరించాలని, ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని, అర్హులైన కారోబార్లని బిల్ కలెక్టర్‌గా నియమిస్తామని అర్హులైన వారిని సహాయ కార్యదర్శిగా నియమిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని, 10 నెలలు అవుతున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దుర్మార్గమని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది లింగయ్య, బాబు, కుమారి, నరేష్, వెంకన్న, ఉష, నాగమ్మ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను విడుదల చేయాలి

నడిగూడెం,ఆగష్టు08, ప్రభాతవార్త :



రైతు భరోసాను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాలో నగదు జమ చేయాలని సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.1.50వేల కోట్లు మాత్రమే కేటాయించడంతో రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. వ్యవసాయ రంగానికి 25 శాతాన్ని బడ్జెట్ కేటాయించాలన్నారు. 55 సంవత్సరాలు దాటిన రైతులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. వరి పంటకు బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో హామీ ఇచ్చిందని, ఈ వానాకాలం నుంచే బోనస్ అమలు చేయాలన్నారు. ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయానికి డిజీల్, సబ్సీడీ ధరకే అందించాలన్నారు. ఈ సమావేశంలో మండల సీపీయం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కోట్ల శ్రీనివాస్, నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మస్తాన్, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం,ఆగష్టు08, ప్రభాతవార్త :



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల, గురుకుల కళాశాలలో గురువారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై అజయ్‌కుమార్ మాట్లాడుతూ .. వ్యక్తిగత సమాచార వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని, తెలియని వ్యక్తులు ఫోన్ చేసి అడిగితే చెప్పవద్దని సూచించారు. డబ్బులు నష్టపోకుండా జాగ్రత్త పడాలన్నారు. లోన్‌యాప్స్, ఆన్‌లైన్ గేమ్స్, ఫోన్‌లకు వచ్చిన ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని అన్నారు. బ్యాంకు ఖాతాల నుంచి పైకం నష్టం జరిగితే 1930కు కాల్ చేసి చెప్పాలన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తిచేశారు. అదేవిధంగా డ్రగ్స్ నియంత్రణలో విద్యార్థులపాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీహెచ్ వాణి, ఏఎస్సై జగనాథం, మల్సూర్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మునగాల యూత్

మునగాల ప్రభాతవార్త:



కాలు లేని యువకునికి ఆర్థిక సహాయంగా రూ.7వేలు ఇచ్చి మునగాల యూత్ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకెళ్తే కృష్ణాజిల్లా నందిగామ మండలానికి చెందిన గోపి అనే యువకుడికి రోజువారి పని నిమిత్తం వంటలకు వెళ్లేవాడు. వంటలకు వెళ్లిన పాత్రలు పడుతుండగా చెయ్యి జారి కాలు మీద పడటంతో కాలు విరిగిపోవడం జరిగింది. ఇంట్లో కుటుంబ సభ్యులు పట్టించుకోకపోవడంతో గురువారం గోపి మునగాల మండల కేంద్రానికి చెందిన యువకులు ప్లాస్టిక్ కాలు కోసం రూ.7వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆర్థిక సహాయం చేయడంతో పాటు గ్రామస్తులతో సభ్యత్వం ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జీవాలు శ్వాసకోస వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు



**కోదాడ ప్రభాతవార్త:** పశు పోషకులు, జీవాలు శ్వాసకోస వ్యాధులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు వైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ బి.శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ప్రాంతీయ పశు వైద్యశాలను సందర్శించి, భవనం పాతపడి పెచ్చు లూడుతూ, వీగిపోయిన కిటికీలతో వర్షానికి కురుస్తున్న పాత బిల్డింగ్ మార్చడానికి ప్రయత్నం చేయాల్యని స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్‌కి సూచించారు. వన మహోత్సవంలో భాగంగా పశు వైద్యశాల ప్రాంగణం లో మొక్క నాటి నాటిన అన్ని మొక్కలు పెద్దయ్యేంతవరకు సంరక్షించా లని సూచించారు. తొలిసారి కోదాడకు వచ్చిన సందర్భంగా సిబ్బందితో కలిసి జిల్లా పశువైద్య, పశు సంవర్ధక అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ సత్తు నాగేశ్వరరావు, సిబ్బంది రాజు, చంద్రకళ, ప్రశాంత్ పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన సీపీయం నాయకులు

నడిగూడెం,ఆగష్టు08, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన సీపీయం సీనియర్ నాయకులు గుండ్లపల్లి నాగేశ్వరరావు మృతిచెందడం పట్ల ఆ పార్టీ నాయకులు గురు వారం సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకు తీరని లోటని అన్నారు. ప్రజల ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని, సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీయం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వీరాంజనేయులు, సీతారామిరెడ్డి, యేసు, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

నడిగూడెం,ఆగష్టు08, ప్రభాతవార్త :

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన నడిగూడెంలో గ్రామపంచాయతీ కార్మికులు గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో సయ్యద్ఇమామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ .. గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. నెలవారీగా వేతనాలను చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా గౌరవ వేతనం రూ.26వేలు నెలకు ఇవ్వాలని కోరారు. గతంలో ఆందోళనలు చేపట్టినప్పటికి ప్రభుత్వం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలో భాగంగా విద్యుత్, మంచినీటి సరఫరా పారిశుద్ధ్యపనులను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, వెంకన్న, నాగభూషణం, కమలాకర్, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త** గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్య కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని, గత ఎన్నికల ముందు వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిబిటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబిటియు జిల్లా నాయకులు ఎండి.పాషా, ముత్యాల చంద్రకాంత్, దోనూరి నర్సిరెడ్డి, సైదులు, వీరస్వామి, వంశీ, మారయ్య, అత్తమ్మ, లక్ష్మమ్మ, సుశీల, భాగ్యమ్మ, సుజాత, ఉమారాణి, విజయ, కోమ యాదమ్మ, జోలమ్మ, గాలయ్య, చంద్రయ్య, వెంకటయ్య తదితరులున్నారు.

# బుద్ధదేవ్ ఆశయ సాధనకు యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలి




సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త :*

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఐఎం పోలిట్ బ్యూరో మాజీ సభ్యులు బుద్ద దేవ్ భట్టాచార్య ఆశయ సాధనకు యువత పార్టీ శ్రేణులకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సిపిఎం జిల్లా కార్యలయంలో ఆయన చిత్రపటానికి పూలమాటవేసి నివాళులర్పించారు. దొడ్డి కొమరయ్య భవన్లో నిర్విహించిన సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం, సిపీఐ (ఎం) సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య (80) కన్నుమూశారని, దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన కోల్‌కొతాలో గురూరం ఉదయం ఎనిమిది గంటలకు తుదిశ్వాస విడిచారని చెప్పారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యంమంత్రిగా ఉన్న సమయంలో 2004లో ప్రభుత్వ ఎన్జీ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన సమరభేరి సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపరు. 2000 నుంచి 2011 వరకు వరసగా 11 ఏండ్ల పాటు పశ్చియ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఆయన సేవలందించారని గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రిగా బల్లిగంజ్ ప్రాంతంలోని రెండు చిన్న గదులు ప్రభుత్వ అపార్ట్‌మెంట్‌లో నివసించడం అంటే ఆయన సింపుల్ సిటీకి నిదర్శనమన్నారు. 1944 మార్చి 01న భట్టాచార్య ఉత్తర కోల్‌కత్తాలో జన్మించారని 1966లో సీపీఎం ప్రాథమిక సభ్యుడయ్యారు. 1968లో పశ్చిమ బెంగాల్ డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1971లో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 1982లో కార్యదర్శి వర్గ సభ్యుడిగా.. 1984 నుంచి పార్టీ కేంద్ర కమిటికి అతిథిగా ఉన్నారు. 1985లో కేంద్ర కమిటీ సభ్యుడుగా 2000 నుంచి పొలిట్ బ్యూరో సభ్యుడిగా పనిచేశారు. బుద్ధదేవ్ కోల్‌కత్తాలోని ప్రెసిడెన్సి కాలేజ్ పూర్వ విద్యార్థి . ఆయన పూరిన తస్థాయిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టే ముందు ఉపాధ్యాయుడిగా పనిచేశారు. 1977 లో తొలిసారి కాశిపూర్ - బెల్గాచియా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1987లో ఓడిపోయినా అదే ఏడాది జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచి మంత్రి అయ్యారు. 1987 - 96 మధ్య కమ్యూనికేషన్స్ అండ్ కల్చర్ డిపార్టుమంఎట్‌ను మరియు 1996 - 99 వరకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖను నిర్వహించాడు. అంచలంచెలుగా తన వృత్తి జీవితంలో ఎదిగిన బుద్ధదేవ్, జోతి బసు ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2001, 2006లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయ తీరాలకు చేర్చారు. ఆయన అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారు. బాలీగంజ్‌లోని చిన్న ఇంట్లోనే నివసించేవారు. సీఎంగానూ అక్కడి నుండే విధులు నిర్వర్తించారు. ఇప్పుడు అక్కడే తుదిశ్వాస విడిచారు. వీరికి భార్య మీరా, కూతురు సుచేతన ఉన్నారని చెప్పారు. పశ్చిమ బెంగాల్లో వామ పక్ష ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భూసంస్కరణల చట్టాన్ని ఉపయోగించి కొన్ని వేల ఎకరాల భూ పంపిణీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఉన్నప్పుడు మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేఖంగా నికరంగా నిలబడి పనిచేశారని చెప్పారు. కామ్రేడ్ బుద్ధదేవ్ మన నుండి దూరం కావడంబాధాకరమే అయినప్పటికి ఆయన మరణం బెంగాల్ పార్టీ తీరని లోటని చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం యావత్ పార్టీశ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, అనంతుల శంకరయ్య, పి.నర్సిరెడ్డి, దండపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పానగుండ్ల అచ్చాలు, కుంభం కృష్ణ రెడ్డి, కొండ వెంకన్న, శంకర్, నరేష్, పోలే సత్యనారాయణ, వరుణ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## అకారణంగా తనపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

...బాధితుడు అంకూరి వెంకటయ్య

*చింతపల్లి,8ఆగస్టు,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం హరిజనా పురం గ్రామానికి చెందిన తనపై అకారణంగా దిడి చేసి గాయపరిచిన ఈఎల్ ఆల్ఫాగ్రూప్ ఆఫ్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బాధితుడు అకూరి వెంకటయ్య అన్నారు.హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నా వెంకటయ్య గురువారం వార్త ప్రతినిధితో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మాల్ పట్టణ కేంద్రంలోని ఈఎల్ ఆల్ఫాగ్రూప్ ఆఫ్ కంపెనీలో ఉద్యోగిన్నైన తనను బుధవారం సాయంత్రం చైర్మన్ సొంత పనులపై ఉద్యోగులందరినీ చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు పిలిపించారని,కంపెనీ ఓనర్ పెద్దన్న కుమారుడు ,అల్లుడు మరి కొంతమంది తనను మభ్యపెట్టి కారులో తీసుకెళుతూ ఉండగా,మరోకారులో కొంత మంది వ్యక్తులు వచ్చి చింతపల్లి సాయిబాబా గుడి దాటిన తరువాత తనను కారు నుండి దింపి కింద పడేసి ధారుణంగా కొట్టారని తెలిపారు.తీవ్రగాయాలతో ఉన్న తాను అరవడంతో చుట్టుపక్కలవారు రావడం గమనించి వారు పారి పోయారని చెప్పారు. తీవ్రంగా గాయపడిన తనును సమీపంలోని పీపుల్స్ హాస్పిటల్‌లో చేర్పించారని,ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు.తనపై దాడి చేసి గాయపరిచిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వెంకటయ్య కోరారు.

## తవక్లాపూర్-నగరదుబ్బ తండా రోడ్డును

బిటి రోడ్డుగా మార్చాలంటూ వినతి

**డిండి,ఆగస్టు 8,ప్రభాతవార్త** డిండి మండలంలోని తవక్లాపూర్ నుంచి నగరదుబ్బ తండా మధ్యలోగల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలంటూ సిపిఐ జిల్లా నాయకులు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసంద ర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తవక్లాపూర్ గ్రామపంచాయతీ నుండి నగర దుబ్బతండ గ్రామపంచాయతీ మధ్యన ఉన్న మట్టి రోడ్డు వర్షాలు కురిసినప్పుడు వాహనాలు ప్రయాణించి పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి ఈ రెండు గ్రామపంచాయతీ ప్రజలకు, వాహన దారులకు, ప్రయాణి కులకు ఈ రోడ్డు ప్రమాదకరంగా తయారైందని ఆవేదన వ్యక్తంచేశారు. రెండు గ్రామ పంచాయతీల ప్రజలకు సంబంధించిన ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని, దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి విజయేందర్‌రెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యనమల్ల నవీన్ తదితరులు ఉన్నారు.



## అంటువ్యాధుల నివారణకు పరిసరాల శుభ్రత అవశ్యం

మండల ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు

**కట్టంగూర్,ఆగస్టు 8,ప్రభాతవార్త** అంటువ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రత ఎంతో ఆవశ్యమని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని గురువారం ఆయన మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పరిశీలించారు. ఈసంద ర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థిని, విద్యార్థులను స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అమలవుతున్న తీరును, వారు చేపట్టిన కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ పాఠశాలతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించే విధంగా తమ తమ ఆవాసాలలో తమ తల్లిదండ్రులకు పెద్దలకు అవగాహన కలిగించాలన్నారు. మొక్కలు నాటడానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలని తద్వారా పర్యావరణ పరిరక్షణ చేయవచ్చునని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కె.ఆంథోని, ఉపాధ్యాయులు ఎం.ఏ.గఫూర్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## పరిశుభ్రతతోనే అందరికి ఆరోగ్యం

*కొండమల్లేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*



పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతోనే అందరికి ఆరోగ్యం ఏర్పడుతుందని ఎంపీడీవో, కొండమల్లేపల్లి స్పెషల్ ఆఫీసర్ రాంరెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు గురువారం ఎంపీడీవో సెంట్రల్ బ్యాంకు వెనకాల నుండి గ్రామపంచాయతీకి వెళ్లే దారిలో కంపచెట్లను తొలగింప చేసి వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బురదగా ఉన్న రోడ్డుపై మట్టిని పోయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కంపచెట్లను తొలగించి గ్రామపంచాయతీ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నర్సింహ్మారావు,ఈవో డాకు నాయక్, మెడికల్ ఆఫీసర్ డా.ఉషారాణి, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్డిపల్లి వీరస్వామి జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, ఆగస్టు 8,ప్రభాతవార్త*

మండలకేంద్రానికి చెందిన జిల్లా యువజన కా ంగ్రెస్ నాయకుడు రెడ్డిపల్లి వీరస్వామి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున వీరస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాత్రి యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించి టపాసులు పేల్చారు.

## కట్టంగూర్‌లో పంచాయతీ కార్మికుల ధర్నా




**కట్టంగూర్, ఆగస్టు 8,ప్రభాతవార్త** మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కట్టంగూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు సఫాయి బంధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు పాల్గొని గ్రామపంచాయతీ కార్మికుల ఉద్దేశించి మాట్లాడిన గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేదనలు చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని,గ్రామపంచా సిబ్బందిని పిఆర్సి పరిధిలోకి తీసుకోవాలని, జీవో నెంబర్ 60 ప్రకారం కనీస కనీస వేతనం నెలకు 19000 ఇవ్వాలని, మరణించిన కార్మికులకు రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామ పంచాయతీ కార్మికుల ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొడిచేటి సులో చన, జిల్లా కమిటీ సభ్యులు కాసర్ల స్వప్న,కత్తుల రామలింగయ్య, మండల కమిటీ సభ్యులు పొన్నంరాజు వెంకన్న, కరింగు మల్లేష్, బండారు మధు, పుల్లిగిల్ల లింగస్వామి, ఉత్కూరి పార్వతమ్మ, ఆకుల రమేష్, చొకళ్ళ భాగ్యరేఖ, కట్టంగూరు మండల గ్రామపంచాయతీ కార్మికులుపాల్గొన్నారు.

# క్రీడా సామగ్రి వితరణ

చండూరురూరల్, 8ఆగష్టు,(ప్రభాతవార్త):



చండూరు పట్టణానికి చెందిన పంపాటి మాణిక్యమ్మ పెద్ద హనుమంతు దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు పాంపాటి భాస్కర్ చండూరు ఉన్నత పాఠశాలకు 25 వేల విలువగల క్రీడా సామాగ్రిని గురువారం అందజేశారు.స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం



భాస్కర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం సహాయం అందిస్తానని తెలిపారు.గతంలో పాఠశాలలో నిర్మించిన పాంపాటి భవనాన్ని ఆధునీకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం మాట్లాడుతూ చండూరు హైస్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాలకు ఆధునిక సౌకర్యాలను అందించి పేద విద్యార్థుల అవసరాలను తీర్చాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పాంపాటి భాస్కర్,పంపాటి శ్రవణ్ కుమార్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బావాండ్ల వీరేశం, మద్దోజు సుధీర్‌బాబు, బి.సైదులు, గంట వెంకటేష్,రాపోలు యాదగిరి, పి.యాదయ్య,వెంకట్‌రెడ్డి, కె.సతీష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించి ...మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,8ఆగష్టు,(ప్రభాతవార్త):



నేరుడుగొమ్ము మండలం వైజాగ్ కాలనీ గ్రామానికి చెందిన ఎల్లూరి తోటమ్మ,కచరాజుపల్లి గ్రామానికి చెందిన బొమ్ము వెంకటయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం ఆయా గ్రామాలలో వేరువేరుగా మృతుల కుటుంబాలను రవీంద్రకుమార్ పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేముల రాజు,మాజీ ఎసర్పంచ్‌లు దూద బావోజీ,నాగు నాయకన,వదత్య బాలు,తదితరులు ఉన్నారు.

# ఉచిత వైద్య శిభిరం

మర్రిగూడ,8ఆగష్టు,(ప్రభాతవార్త):

మండలంలోని కుదాభక్షుపల్లి గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారికి బెతెల్ న్యూలఫ్ చర్చి వారి ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హోప్ వారి సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బి.కృపాదనం, రెవరెండ్ కిరణ్ జయరాజ్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గంలో ప్రజలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో తోడ్పాటుగా ఉంటుందని అన్నారు.ప్రజలు అనారోగ్య సమస్యలపట్ల అశ్రద్ధవహించకుండా సమీపంలో ఆసుపత్రుల్లో చూపించుకొని



వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు.ఈ వైద్యశిభిరంలో పలు అనారోగ్య సమస్యలతో వచ్చినవారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇస్కిల్ల యాదగిరి,బూడిద జాన్సన్,సిరిపంగి శ్రీనివాస్,బిస్కిల మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం

చండూరు,8ఆగష్టు,(ప్రభాతవార్త):



చండూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగం సిఐ ఏ.వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం చెట్లను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ మొక్కలు నాటాలని,చెట్లు వల్ల వర్షాలు బాగా కురుస్తాయని వాయు కాలుష్యం ఉండదని ,వాతావరణం బాగుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్న,పోలీస్ సిబ్బంది స్వర్ణ నాయక్, శంకర్,శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బిజెపి నాయకులు

చండూరు,8ఆగష్టు,(ప్రభాతవార్త):



చండూరు పిఎస్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఎన్.వెంకన్నను గురువారం బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్,రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, భూతరాజు శ్రీహరి,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,బొబ్బిలి శివ,సోమ శంకర్, కటిక నరేష్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మర్రిగూడ,8ఆగష్టు,(ప్రభాతవార్త):

మర్రిగూడ మండలం యరగండ్ల పల్లి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు.పోలగోని యాదయ్యకు 48వేలు,పోలగోని ప్రసాద్‌కు 18వేలు,గొడ్డేటి వెంకటయ్య 36వేలు,దంటు లక్ష్మమ్మ 31వేలు,ముద్దం వెంకటయ్యకు 42వేలు,ఐరగోని శ్రీనుకు 21 వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, కాకులవరం అశోక్‌రెడ్డి, మాదెం జంగయ్య,జమ్ముల వెంకటేషన, సిలువేరు యాదయ్య, ఆకారపు శ్రీను, గ్యార వెంకటేష్,పోలె చిన్న పెద్దయ్య, దండేటికారన నాగార్జున్,మడెం శంకర్,వనపర్తి సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పటివేత

డిండి,ఆగస్టు 8,(ప్రభాతవార్త



ఎలాంటి అనుమతి లేకుండా అక్రంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు డిండి ఎస్ఐ రాజు తెలి పారు. ఈమేరకు డిండి పోలీసులు అందించిన వివరాల ప్రకారం గురు వారం ఉదయం తెల్లవారుజామున ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్‌లో నింపుకొని వెళ్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వీధిలైట్లు ఏర్పాటు

మునుగోడు,8ఆగష్టు,(ప్రభాతవార్త):



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు పట్టణానికి వీధిలైట్ల ఏర్పాటు కోసం 5లక్షల రూపాయలను మంజూరు చేయగా, వాటిని గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.పూజ,గ్రామ కార్యదర్శి రాజశేఖరనరెడ్డి,మాజీ ఎంపిపి కర్నాటి స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ జిట్టగోని యాదయ్య, మాజీ సర్పంచ్ పందుల నరసింహ,యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి,పందుల సంపత్,సింగం గిరి, రావిరాల కుమారస్వామి, రాజు,కాలం వెంకన్న, జిట్టగోని సైదులు,మునుగోటి సాయి,దుబ్బ ప్రభాకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ సిఈవో ఆదేశాలు బేఖాతరు చేసిన మండల అధికారులు

...జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

మునుగోడు,8ఆగష్టు,(ప్రభాతవార్త):

ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతుందని గ్రామస్తులు గురువారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కొందరు వ్యక్తులు భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని జులై 24న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు, స్పందించిన జెడ్పీ సీఈవో హద్దు రాళ్ల పాతాలని ఎంపిడివో, ఎంపివోను ఆదేశించారని గ్రామస్తులు తెలిపారు.అయినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో నిర్లక్ష్యం వహించిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.వినతిపత్రం ఇచ్చినవారిలో పోగుల ప్రకాష్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి : ఆదిమల్ల సుధీర్

*కేతేపల్లి, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండల కేంద్రంలో నేడు గ్రామపంచాయతీ కార్మికుల ఒక్కరోజు సమ్మె జరిగింది. ఈ సమ్మెలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఆదిమల్ల సుధీర్ పాల్గొని మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు గ్రామపంచాయతీలో పనిచేస్తున్నారు. వారి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేయించుకుంటుంది కార్మికుల యొక్క హక్కులను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కడుపునిండా తిండి లేకుండా వారితో ఉడిగంచేయించుకోవడం పాలకులకు అలవాటుగా మారింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కనీస వేతనం చట్టం ప్రకారంగా 22వేల వేతనం ఇవ్వాలని ఉద్యోగం పర్మనెంట్ చేయాలని ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ చేయించాలని గ్రామపంచాయతీ కార్మికుల యొక్క బాధలు తీర్చడం కోసం ప్రభుత్వం



ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గంధమల్ల ఆశీర్వాదం ముక్కాల వెంకటేష్, వంటల లింగయ్య జానయ్య రజిత ఆరోగ్యమ్మ వెంకటమ్మ లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బుద్దదేవ్ మృతి పార్టీకి తీరని లోటు

*చిట్యాల, ఆగస్టు 08, ప్రభాతవార్త:*



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సిపిఐ ఎం మాజీ పోలీట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బుద్దదేవ్ భట్టచార్య మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీ జిల్లా కమిటి సభ్యుడు భవిష్యత్తు శంకరయ్య అన్నారు. బుద్దదేవ్ అనారోగ్యానికి గురై కలకత్తాలోని వైద్య కళాశాలలో చికిత్స పొందుతూ గురు వారం మరణించారు. ఆయన పూలమాలలు వేసి సంతాపాన్ని తెలియ జేశారు. జిట్ట సరోజ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు నరసింహ, నెల్లికంటి నరసింహ, లడే రాములు, గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య, అక్కనపల్లి నాగయ్య, చిరబోయిన గట్టయ్య, జిట్ట సురేష్, బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి, నాగిళ్ళ మల్లమ్మ, యాదమ్మ, అరుణ తదితరులు ఉన్నారు.

## యాదగిరిని పరామర్శించిన ఉషయ్య

*నార్కట్‌పల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన ఏనుగు యాదగిరి రెడ్డి అనారోగ్యంతో నల్లగొండలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గురువరాం ఆయనను ఆస్పత్రికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, మైల యాదయ్య, మైల లింగయ్య తదితరులు ఉన్నారు.

## బస్టాండ్ రోడ్డులో గుంతలు పూడ్చివేత

*నకిరేకల్ 08 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు స్థానిక బస్టాండ్‌కు వెళ్లే దారిలో గుంటలు ఏర్పడడంతో నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మున్సిపల్ ఏఈ గౌతమ్‌తో కలిసి గుంటలు పడిన రోడ్డు సరి చేయిస్తున్న తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఆర్టీసి కంట్రోలర్ పల్స వీరయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దశదినకర్మలో మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు

*నకిరేకల్ 08 ప్రభాతవార్త*



మండలంలోని నోముల గ్రామానికి చెందిన గుండగోని గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన దశదినకర్మ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుండగోని జంగయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు,గౌడ సంఘం నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## బోగారం వాసికి కొండా లక్ష్మణ్‌బాపూజీ అవార్డు

*రామన్నపేట, ఆగస్టు8 ప్రభాతవార్త*



మండలంలోని బోగారం గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు కందగట్ల ఆదినారాయణకు చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్ర ప్రదర్శనను పురస్కరించుకుని జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 32మంది చేనేత కళాకారులను ఈ అవార్డుకు ఎంపిక చేయగా వారిలో ఆదినారయణకు ఈ అవార్డు దక్కడం విశేషం.రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్‌రావుచేతుల మీదుగా గురువారం ఈ అవార్డును ఆయన అందకున్నారు.

## బుద్దదేవ్ మృతి పార్టీకి తీరని లోటు

*చిట్యాల, ఆగస్టు 08, ప్రభాతవార్త:*



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సిపిఐ ఎం మాజీ పోలీట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బుద్దదేవ్ భట్టచార్య మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీ జిల్లా కమిటి సభ్యుడు భవిష్యత్తు శంకరయ్య అన్నారు. బుద్దదేవ్ అనారోగ్యానికి గురై కలకత్తాలోని వైద్య కళాశాలలో చికిత్స పొందుతూ గురు వారం మరణించారు. ఆయన పూలమాలలు వేసి సంతాపాన్ని తెలియ జేశారు. జిట్ట సరోజ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు నరసింహ, నెల్లికంటి నరసింహ, లడే రాములు, గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య, అక్కనపల్లి నాగయ్య, చిరబోయిన గట్టయ్య, జిట్ట సురేష్, బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి, నాగిళ్ళ మల్లమ్మ, యాదమ్మ, అరుణ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి




*చిట్యాల, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి నాటిన మొక్కను సంరక్షించాలని స్థానిక కనకదుర్గ దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషన్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక కనకదుర్గ దేవాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బుద్ద విమల, కృష్ణమూర్తి, గంజి వెంకటేశ్వర్లు, వరకంతం నర్సిరెడ్డి, పూజారి గోవింద్, శుభం మిశ్రా దేవాలయ సిబ్బంది తదితరులున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులు ఒక్కరోజు సఫాయి బందు

*మునగాల ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ కార్మికులు ఒక్కరోజు సమ్మె సపాయి బందు గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ.. జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికు లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీఓ శ్రీనివాస్‌కు పలు డిమాండ్‌లతో కూడుకున్న వినతిపత్రాన్ని అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బందారు గురువమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు వాసిమేకల వెంకటేశ్వర్లు, జిపి వర్కర్స్ మండల అధ్యక్షుడు ఎల్.నాగార్జున్, కార్యదర్శి మామిడి వెంకన్న, డి.రవి, పి.నరసయ్య, ఎన్.గోపిరెడ్డి, జె.బజార్, ఎస్.రామారావు, ఎస్.రఘు, శ్రీను, ఎం.ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెరువులకు చేరని సాగర్ నీరు

**మొదటి పేజీ తరువాయి :**



బావులు,బోర్లు, నీటి వసతులు ఉన్న రైతులు వరినారుమళ్ల పెంచి నాటు సైతం పెట్టిన రైతులు ఉన్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా ఈనెల 2న ప్రభుత్వం నీరు విడుదల చేయడంతో ఇప్పటికే నారు పెంచిన రైతులు వరినాట్లు పెట్టడంలో నిమగ్నమైనారు. చెరువుల్లోకి నీరు రాకపోవడంతో చెరువు ద్వారా వ్యవసాయం సాగు చేసే రైతులు నారుమడులు పెంచలేకపోయారు. సాగర్ కాలువల నుండి నేరుగా చెరువులకు ఫీడర్ ఛానల్ లేకపోవడం వల్ల సాగర్ నీటితో చెరువులను నింపలేక పోతున్నారు. పంట పొలాల నుండి వచ్చే నీరు మాత్రమే చెరువులోకి వస్తుంది. దీంతో ఇప్పటి వరకు చెరువులోకి చుక్క నీరు కూడా రాలేదు. సూర్యాపేట సీఈ పరిధిలో 1225 చెరువులు ఉండగా, నేరేడుచర్ల ఎన్ఎస్పీ డివిజన్ పరిధిలో 52 చిన్న నీటి చెరువులు ఉండగా ఇప్పటి వరకు ఒక్క చెరువులో కూడా సాగర్ నీరు చేరు కోలేదు. చెరువుల్లోకి, కుంటల్లోకి నీరు చేరుకోకపోవడంతో వీటి పరిధిలోని రైతులు ఇంకా వ్యవసాయ పనులు ప్రారంభించలేదు. ప్రభుత్వం చొరవ తీసుకొని సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని చెరువులకు ఫీడర్ ఛానల్ నిర్మించినట్లయితే వేసవి కాలంలో సైతం సాగర్ నీటితో చెరువులను నింపవచ్చని, దీని వలన గ్రామాల్లో భూగర్భ జలాలు పెంపొంది తాగునీటి వసతులు తొలగిపోతాయని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. వారంలో చెరువులు నిండుతాయి... డీఈ అమరేందర్‌రెడ్డి ఆయకట్టు పరిధిలోని చెరువులకు ఫీడర్ ఛానల్ లేకపోవడంతో సాగర్ నీటితో చెరువులు నింపలేకపోతున్నామని మేజర్ మైనర్ కాలువలన్నింటిలో సాగర్ నీరు వస్తున్నందున ఒక వారంలో చెరువులన్నీ సాగర్ నీటితో నిండిపోతాయని నీటిపారుదల శాఖ డీఈ అమరేందర్‌రెడ్డి తెలిపారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలి

**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

*మేళ్లచెరువు ఆగస్టు 8 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ వానా కాలం సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు, గ్రామ పరిశుభ్రతకు, ఇంటి పరిశుభ్రతకు, వ్యక్తిగత పరిశుభ్రతకు, పరిసరాల పరిశు భ్రతకు ప్రజలంతా సహకరించాలని కోరారు. పుర వీధులు, మురికి కాలువల్లో పలు చోట్ల ఉన్న మురికి నీటిని తొలగించి ఆయిల్ బాల్స్ వేయించారు. మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్‌ను వేయించారు. దోమలను పూర్తిగా నివారించేందుకు అన్ని వీధులల్లో మలాటియాన్ కలిపిన దోమల మందును ఫాగింగ్ చేయించారు. మంచినీటి ట్యాంక్‌లను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయించారు. అన్ని వాడలలో పారిశుద్ధ్య పనులను ఎంపిడివో పరిశీ లించారు. వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండ,కప్పలకుంటతండా, మంగలికుంటతండ, కందిబండ, నల్లబండ గూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండ, రామాంజనేయతండ గ్రామ పంచాయితీలలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపివో తిరునగరు గోపి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ ఉషారాణి, గ్రామ పంచాయితీ కార్యదరు ్శలు మహ మ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవయ్య, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, గుగులోత్ నాగలక్ష్మి, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డిలు ప్రజలందరికీ స్వచ్ఛదనం- పచ ్చదనం కార్య క్రమాల గురించి వివరిస్తూ పారిశుద్ధ ్య o, పరిశుభ్రత, శానిటేషన్, ప్లాంటేషన్, క్లోరినేషన్ కార్యక్రమాలను ముమ్మరంగా జరిపించారు. ఈ కార్యక్రమాలలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలుపాల్గొన్నారు.



## సర్వేల్‌లో రైతు ఉత్పత్తిదారుల సమైఖ్య భవనానికి భూమిపూజ

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో రైతుల ఉత్పత్తి దారుల సమైఖ్య భవన నిర్మాణ పనులను ఎంపిడిఓ జనార్ధన్‌రెడ్డి, మధర్ డెయిరీ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు జులియన్ పోలిశెట్టిలు పాల్గొని భూమిపూజ నిర్వహించారు. 2019లో నేషనల్ బ్యాంకు ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సహకారంతో నారాయణపురం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ధన్ ఫౌండేషన్ ప్రోత్స హించింది. రిజిస్ట్రేషన్ జరిగిన నాటి నుంచి ఈ ఫెడరేషన్ రైతాంగం ఎదుగుదలకు కృషి చేస్తోందన్నారు. ఈ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా రైతులకు న్యాయమైన పంట ఇన్‌పుట్స్, క్రాఫ్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్, కస్టమ ్ర హైరింగ్ సెంటర్లు, వాల్యూ అడిషన్ అండ్ మార్కెటింగ్, ఆగ్రో అడ్వైజరీ సేవలు అందుతాయన్నారు. ఫార్మర్స్ ఫెడరేషన్ సుస్థిరతను పెంపొందించేందుకు మధర్ థెరిస్సా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఈ సంస్థకు మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చిందన్నారు. సుమారు రూ.26,00000 వ్యయంతో ఫెడరేషన్ భవనాన్ని మంజూరు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఛైర్మన్ పల్లె పుష్పారెడ్డి, సెక్రటరీ జక్కిడి మేఘారెడ్డి, బోర్డు సభ్యులు, సీఈఓ దేవరకొండ బాబు, ధన్ ఫౌండేషన్ రీజినల్ కో-ఆర్డినేటర్ మల్లికార్జున్, సర్వేల్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మన్ గుత్తా శేఖర్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ వెల్లంకి చెందినగౌడ్, మాజీ తాజా సర్పంచు కట్టెల భిక్షపతి, మాజీ సర్పంచు మానుపాటి సతీష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయులు నలపరాజు స్వామి, వెనుమల జగన్‌రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, గాదరి శంకరయ్య, బొల్లమల్ల సత్యనారాయణ, చెరుకు నరేష్, కట్టెల బాలకృష్ణ, వర్ధన్, నాగార్జున, వెల్లంకి నరేష్, భాస్కర్, ఈశ్వర్, గ్రామ రైతులు, నాయకులు ధన్ ఫౌండేషన్ సిబ ్బంది పాల్గొన్నా న్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

*చిట్యాల, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి నాటిన మొక్కను సంరక్షించాలని స్థానిక కనకదుర్గ దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషన్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక కనకదుర్గ దేవాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బుద్ధ విమల, కృష్ణ మూర్తి, గంజి వెంక టేశ్వర్లు, వరకంతం నర్సి రెడ్డి, పూజారి గోవింద్, శుభం మిశ్రా దేవాలయ సిబ్బంది తదితరులున్నారు.



## సదా ఖాతాదారుల సేవలో...

**పోచంపల్లి కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ తడక రమేష్**

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త :*



ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి పోచంపల్లి కో ఆపరేటివ్ బ్యాంకును అధునాతన విశాలమైన నూతన భవనంలోకి మార్చి నట్లు పోచంపల్లి కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ తడక రమేష్ తెలిపారు. గురు వారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో పోచంపల్లి కో ఆపరేటివ్ బ్యాంకును నూతన భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ పోచంపల్లి కో ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. తమ బ్రాంచ్‌లో రైతులకు వ్యాపారులకు తక్కువ వడ్డీలకే రుణ సదుపాయంతో పాటు బంగారంపైన రుణాలు వ్యవసాయ రుణాలు వంటి అనేక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ ఛైర్మన్ రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు సురవెల్లి రమేష్, ఎల్లా హరిప్రసాద్, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, కర్నాటి భార్గవి, గుండు కావ్య, బ్యాంక్ మేనేజర్ మోహన్‌రావు, పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు ఖాతాదారులు పాల్గొన్నారు.

## చెరువుల మరమ్మతులకు నివేదికలు రూపొందించాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, అగస్టు 8 ప్రభాతవార్త*



మిర్యాల గూడ నియోజకవర్గ పరిధిలోని చెరువుల మర మ్మతులకు ఇరి గేషన్ అధి కారులు సమగ్ర నివేదికలు రూపొందించాలని మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆదేశించారు. గురువారం స్థానిక ఎమ్మె ల్యే కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజక వర్గంలో ఉన్న చెరువుల మరమ్మతుల పనులకు అయ్యే ఖర్చులతో పాటు పట్టణంలోని పందిర్లపల్లి చెరువుచుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మా ణానికి నివేదికలు రూపొందించాలన్నారు. ఈనెల 11న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దున్నపోతులగండి ప్రాజెక్ట్ సంద ర్శించనున్నందు ననసమగ్ర సమాచారం సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

**: ఆదిమల్ల సుధీర్**

*కేతేపల్లి, ఆగస్టు 08, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలో నేడు గ్రామ పంచా యతీ కార్మికుల ఒక్కరోజు సమ్మె జరిగింది. ఈ సమ్మెలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ పాల్గొని మాట్లా డుతూ గత 40 సంవత్స రాలుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు గ్రామ పంచా యతీలో పనిచేస్తున్నారు. వారి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేయించుకుంటుంది కార్మికుల యొక్క హక్కులను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కడుపునిండా తిండి లేకుండా వారితో ఊడిగంచేయించుకోవడం పాలకులకు అలవాటుగా మారింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కనీస వేతనం చట్టం ప్రకారంగా 22వేల వేతనం ఇవ్వాలని ఉద్యోగం పర్మనెంట్ చేయాలని ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ చేయించాలని గ్రామపంచాయతీ కార్మికుల యొక్క బాధలు తీర్చడం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గంధమల్ల ఆశీర్వాదం ముక్కాల వెంకటేష్, వంటల లింగయ్య జానయ్య రజిత ఆరోగ్యమ్మ వెంకటమ్మ లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం ప్రజా ఉద్యమంలా చేపట్టాలి

**...సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి**

*త్రిపురారం,8ఆగష్టు,ప్రభాతవార్త:*

కాలుష్యరహిత సమాజ నిర్మాణంతో పాటు ప్రజలను వ్యాధులబారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమంలా చేపట్టాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.ప్రేమ్‌కరణ్ రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్య క్రమంలో ఆయన సాగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి,పథక సంచాలకులు రాజ్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంపే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని దానిని సామాజిక బాధ్యతతో చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచా యతీలో ప్రత్యేక అధికారి ,పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో పారి శుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సీజనల్ అంటు వ్యాధులు ప్రబలకుండా దోమలను నివారించి,మొక్కల సంరక్షణకు ఉపాధిహామీ, స్వయం సహాయ,ప్రజా, యువజన సంఘాల సమన్వయ సహకారంతో కార్య క్రమాలను విజయవంతం చేయాలన్నారు.పర్యావరణానికి కీడు చేసే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన,క్విజ్ పోటీలు




నిర్వహించి బహుమతులను అందజేశారు.స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ,మండల ప్రత్యేక అధికారి వందనపు శ్రీదేవి ఆద్వర్యంలో గ్రీన్ క్లబ్ సహ కారంతో అందించి గుడ్డ సంచులను పంపిణి చేశారు.పాఠశాల ఆవ రణలో మొక్కలు నాటారు. అనంతరం ఎంఈవో బాలాజి నాయక్ మద్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి,ఎంపివో నారా బత్తోజు సుధీర్‌కుమార్, ఎపిఎం అశోక్ కుమార్,ఎపివో శ్యామల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్తి భరత్‌రెడ్డి, ప్రధానో పాధ్యాయులు రమావత్ రవి, సైదిరెడ్డి,రవి,గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంగమ్మ, ఐకెపి ,ఉపాధిహామీ, అంగన్వాడీ,వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.

# విద్యుత్ నియంత్రికల సామాగ్రి దొంగల అరెస్ట్

**మొదటి పేజి తరువాయి :**

వారు తాము చేసిన నేరాలను అంగీ కరించినట్లు తెలిపారు. వివరాల్లోకెళ్తే నల్లగొండ జిల్లాలోని వాడపల్లి, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ వేములపల్లి, త్రిపురారం, తిప్పర్తి, నల్లగొండ,చిట్యాల, నకిరేకల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ పొలాల వద్ద రైతులు విద్యుత్ సరఫరా కొరకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ నియంత్రికలను లక్ష్యంగాచేసుకొని ఒకే కుటుంబానికి చెందిన అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లాకు చెందిన మేగావత్





రంగానాయక్, జటావత్ ఇమామ్ నాయక్, జటావత్ మౌలానానాయక్, షేక్ జటావత్ వలీనాయక్, నల్లగొండ జిల్లా చందంపేటకు చెందిన కేతావత్ సునీల్‌నాయక్‌లు హైద్రాబాద్‌లోని సింగరేణికాలనీలో నివాస ముంటూముఠాగా ఏర్పడి తమ సొంత కారులో పగటిపూట వ్యవసాయ విద్యుత్ నియంత్రికలను గుర్తించి రాత్రి సమయంలో తమ సొంత కారులో వచ్చి విద్యుత్ నియంత్రికల విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి వాటిని ధ్వంసం చేసి అందులోని కాపర్‌కాయిల్స్, అయిల్ చోరీ చేసి హైద్రాబాద్‌లోని తమకు తెలిసిన పాత ఇనుము వ్యాపారస్తులు మూడావత్ సుజాత, నరేష్‌లకు తక్కువ ధరకు విక్రయించి అక్రమంగా సొమ్ము చేసుకునే వారన్నారు.వారి వద్ద నుండి 9లక్షల నగదు, ఒక కారు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోగా వారిలో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారిపై వివిధ పోలీస్‌స్టేషన్‌లో 34 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ దొంగతనాల కేసులు చేధించి ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా పోలీస్‌శాఖ పనిచేస్తుందని నిరూపించినమిర్యాలగూడ డిఎస్‌పి రాజ శేఖర్ రాజుతో పాటు వారి పర్యవేక్షణలో పనిచేసి దొంగల ముఠాను అరెస్ట్ చేసిన మిర్యాలగూడ గ్రామీణ సిఐ కె.వీరబాబు,టాస్క్‌ఫోర్స్ సిఐ రమేష్ బాబు, వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మహేందర్, వారి సిబ్బందిని అభినందించారు.

## విద్యాశాఖ కమీషనర్ ఆకస్మిక తనిఖీ

**..పనులు వేగవంతం చేయాలి**

**...పాఠశాలలో విద్యాభోధన,వసతులపై ఆరా**

**..పలు సూచనలు**

**....విద్యాశాఖ కమీషనర్ నరసింహారెడ్డి**

*చింతపల్లి,8ఆగష్టు,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలంలోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నరసింహారెడ్డి గురువారం పర్యటించారు.కురంపల్లి ప్రాథమిక,జిల్లా పరిషతన పాఠశాలలను ఆకస్మికంగా తనిఖి చేశారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరీక్షించి త్వరగా పూర్తి చేయాలని హెడ్మాస్టర్లకు సూచించారు.పాఠశాలలో విద్యాభోధన, కనీస వసతులు,తదితర సమ స్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆయా విద్యా ర్థుల సామర్థ్యాలను పరీక్షించారు.పాఠశాలల్లో రికా ర్డులను, రిజి స్టలను విద్యార్థుల నోట్ పుస్త కాలను పరిశీలించారు.ఉపాద్యాయులకు పలు సలహాలు సూచనలు అందించారు.10వ తరగతి బోయోసైన్స్ ఉపాద్యా యురాలు శాగం విజిత టిచింగ్‌ను వీక్షించి అభి నందించారు. పాఠశాల ఆట స్థలాన్ని పర్యవేక్షించి పిఈటి తస్లీంను అభినందించి ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులు క్రీడల్లో ముందు ఒడేలా చర్యలు తీసుకో వాలన్నారు. పాఠశాలను అభివృద్ధి పథంలో





నడిపిస్తున్న ప్రధానో పాదాయురాలు పద్మచారిని, ఉపాద్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం శ్రీ సాయి సన్నిధి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వేద పండితులు ఆయనకు మంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికి బాబా చిత్ర పటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ మదన్ మోహన్, జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ,రీజనల్ జాయింటన డైరెక్టర్ విజయలక్ష్మి, కెజిబివి ఎస్ఓ వాసవి, మోడల్ స్కూలన ప్రిన్సిపాల్ రైసున్ని సాబేగం,సిఆర్‌పి సైదులు,సిసివో షఫీవుద్దిన్,ఎంఐ ఎస్ నరేష్ పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మొక్కలు నాటాడం వల్ల అడవుల వృద్ధి పెరుగుతుంది. కాలుష్యం నివారించవచ్చు, పర్యావరణానికి పరిరక్షించవచ్చు అన్నారు. పర్యావరణ రక్షణ అందరి బాధ్యత అని అన్నారు. నివాస ప్రాంతాలు, కార్యాలయాలు, కాలనీలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయాణ రాజు, డీసీఆర్‌బీ సీఐ పాండరి, పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు, డీసీఆర్‌బీ, ఎస్‌బీ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిభాగాంధీ పాఠశాలను తనిఖీ చేసిన జీఈసీవో సరిత

*తిరుమలగిరి సాగర్, ఆగస్టు 05, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో కస్తూరిభాగాంధీ పాఠశాలను (కేజీబీవీ) గురువారం సెక్టోరియల్ 3 జెండర్ ఈ క్వాలిటీ కో అర్డినేటర్ అఫీసర్ పి. సరిత తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను, వంటగదిని, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేసి బోధన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ కవిత, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి-సిఐటియు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త*



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ సిబ్బంది పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం చేపట్టిన ఒక్కరోజు సమ్మెలో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12.679 గ్రామపంచాయితీలలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52,000 మంది గ్రామపంచాయితీ ఉద్యోగులు కార్మికులుగా పని చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాల పేరుతో విడుదల చేసిన రూ.150,57,59,500/- ల గ్రాంట్‌ను కార్మికులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పిఆర్సీ పరిధిలోకి గ్రామపంచాయితీ సిబ్బందిని తీసుకోవాలని జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికులు చనిపోతే దహన సంస్కారాలకు పదివేల రూపాయలు కాకుండా 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు ఎండి గౌసుద్దీన్, ఎం.యల్లయ్య, ఎన్.నరసింహా, వి.సతీష్, కె.బుచ్చి, రాములు, యాదమ్మ, ఎం.కలమ్మ, ఎం. లింగమ్మ, మల్లమ్మ, శంకరమ్మ, ఎం.లక్ష్మమ్మ, డి.ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెంచాలి

మిర్యాలగూడ, అగస్టు 8 ప్రభాతవార్త


విరివిగా చెట్లు పెంచడం ద్వారా భూగర్భ జలాలు పెంచుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలం చింతపల్లిలో మొక్కలు నాటి మాట్లాడారు. పచ్చదనం పెంపుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి ఇంకుడు గుంతలు తీయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భూగర్భ జలాల పెంపును అందరూ బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలు అంటువ్యాధులు ప్రభలకుండాచర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు సిబ్బంది అధికగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్రెడ్డి, మాజీ



సర్పంచ్ భాణావత్ శంకర్‌నాయక్-లక్ష్మి, దండా ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయ డిఏఓగా సాదత్ బాధ్యతలు

మిర్యాలగూడ, అగస్టు 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయ డివిజనల్ పరిపాలనాధికారి(డిఎఓ)గా మహమ్మద్ సాదత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.హైదరాబాద్‌లోని వక్ఫ్‌బోర్డు లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మహమ్మద్ సాదత్ బదిలీపై జిల్లా కలెక్టరేట్‌కు రాగా మిర్యాలగూడ డిఏఓగా సాదత్‌నునియమించారు. మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు గురువారం ఆయన జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. గతంలో డిఓగా పనిచేసిన జ్యోతి పదవి విరమణపొందారు. సాదత్ ఉద్యోగ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా నాయకుడు సయ్యద్ రన్‌మియా**

మఠంపల్లి ఆగష్టు 8 ప్రభాతవార్త

సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండలవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపిడివో కార్యాలయం ఎదుట ఒకరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు సయ్యద్ రన్‌మియా మాట్లాడుతూ కా ంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరా్వత గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పి 8 నెలలు గడుస్తున్నా సమస్యల పరిష్కారంపై నేటికి దృష్టి సా రించ లేదని కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వారి జీతాలు వారి బ్యాంకు ఖాతా ల్లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది సైదా, అంజయ్య, వీరస్వామి, గురవారెడ్డి, దేవదానం, మైసయ్య, కిట్టయ్య, రాజేష్, సంతోషం, నాగలక్ష్మి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ ర్యాలీని విజయవంతం చేయాలి

**-నియోజకవర్గ ఇంచార్జి ఏడుకొండలు**



మిర్యాలగూడ, అగస్టు 8 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ఆమోదించడం వల్ల ఈనెల 13న ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలనిమిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి మచ్చ ఏడుకొండలుమాదిగ గురువారం పిలుపునిచ్చారు. వర్గీకరణతోనే మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని,30 ఏళ్ల పోరాడి విజయం సాధించిన మంద కృష్ణ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ఘనస్వాగతం పలికేందుకు భారీ సంఖ్యలో మాదిగలు, మాదిగ ఉపకులాలప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్,సంఢ్ర నాగరాజు, సాగర్ నియోజకవర్గ ఇంచార్జి మడుపు శ్రీనివాస్, మాదిగ ఉద్యోగస్తుల సంఘం పట్టణ కన్వీనర్ కోట విజయ్,మంద శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలు పెంచాలి

**జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్**

మిర్యాలగూడ, అగస్టు 8 ప్రభాతవార్త

ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ కోరారు. గురువారం మిర్యాలగూడ



ఐఎంఎ భవన్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఫీవర్ సర్వే చేయాలని ఆదేశించారు. జాతీయ, రాష్ట్రస్థాయి హెల్త్ ప్రోగ్రామ్ జరిపి ప్రజలకు వాటిని అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోడిప్యూటి కలెక్టర్ శ్రీదేవి, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌సమరథ్, డిటిసిఓ డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డిప్యూటి డిఎంహెచ్ఓలు గీతావాణి, కేసా రవి,వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన విద్యుత్ వైరింగ్, మైనర్ రిపేర్లు, టాయిలెట్స్ రిపేర్లు పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులతో బయోసైన్స్ ఇంగ్లీషు మీడియం పాఠాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతన్న వసతులు, పౌష్టికాహారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ నర్సరీని సందర్శించి పెద్ద మొక్కలను మంచి లోకేషన్‌లో నాటాలని,



అలాగే గృహ అవసరాలకు ఆరు మొక్కలను అందించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రంగరాజన్ ఉన్నారు.

మిర్యాలగూడ వార్త

## వెంకటరామాపురం పుర వీధుల్లో ముమ్మరంగా పారిశుద్ధ్యం

మేళ్లచెరువు ఆగష్టు 8 ప్రభాతవార్త

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలలో భాగంగా అన్ని వీధుల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులను, కంపచెట్ల తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు, మురికి నీటిని తొలగించి మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు ఫాగింగ్, నీటి ట్యాంకులను క్లోరినేషన్ కార్యక్రమాలు నిర్వహించారు.



ఈ కార్యక్రమాలలో గ్రామపంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, నాగరాజు, శంభమ్మ, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గృహాలలోకి ఆర్- 3 కాలువ ఊట నీరు

**- ఇబ్బంది పడుతున్న గృహస్థులు**

**- కాలువ కట్ట ఆక్రమణ వల్లే గృహాలలోకి నీరు డీఈ**

నేరేడుచర్ల ఆగష్టు 8 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణం నుండి వెళుతున్న జాన్‌పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్ -3 సాగర్ కాలువలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పట్టణంలోని మిరా ్యలగూడ రోడ్డులోని టౌన్‌హాల్ సమీపంలోని ఇళ్లలోకి ఊట నీరువచ్చి చేరుతుంది. దీంతో రెండు రోజులుగా గృహస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లోని వస్తువులన్నీ తడిచిపోయాయి. మూడు ఇళ్లల్లో ఇదే పరిస్థితి ఉంది. కాలువలో ఉన్న చెత్త తీసివేస్తే సమస్య తగ్గుతుందని బాధితులు వాపోతున్నారు.



సుమారు 40 సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటున్నా ఎప్పుడు ఈ సమస్య రాలేదని, కాల్వలో చెత్త, చెట్లు పెరగడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైందని, సంబంధిత అధికారులుతక్షణం చెత్తను తొలగిస్తే కాల్వలో నుండి నీరు సక్రమంగా ప్రవహించి ఊటనీరు రాకుండా ఆగిపోతుంది. ఎన్ఎస్పీ డీఈ అమరేందర్‌రెడ్డి పరిశీలన.. ఆర్ -3 కాలువ నీరు గృహాలలోకి ప్రవేశిస్తున్న విషయం తెలుసుకున్న ఎన్ఎస్పీ డీఈ అమరేందర్‌రెడ్డి తన సిబ్బందితోకలిసి ఆర్- 3 కాలువ వెంట నీరు వస్తున్న గృహాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాలువ కట్టల ఆక్రమణల వల్లనే ఈ సమస్య దాపురించిందని, గృహాలు ఉన్న వైపు అసలు కట్ట లేకుండా తీసివేయడం వల్లనే నీరు లోనికి వస్తుందన్నారు. కాలువకు 80 క్యూసెక్కుల నీరు వదలాల్సి ఉండగా 65 క్యూసెక్కులే వదులుతున్నామని, ఇపుడు 50 క్యూసెక్కులకు తగ్గించినట్లు తెలిపారు. నీటిని తగ్గిస్తే కాలువ చివరి భూములకు నీరు చేరదని, పెంచితే కాల్వ కట్టలుఆక్రమించుకున్న చోట నీరు ఇండ్లలోకి వస్తుందన్నారు.

# కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం

### లింగాల జెడ్పీహెచ్ఎస్‌లో శానిటేషన్ పనులు

పెన్‌పహాడ్,8ఆగష్టు,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం -పచ్ఛదనం కార్యక్రమం గురువారం 4వ రోజు మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని లింగాల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చెరకుపల్లి జానయ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శానిటేషన్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ,అంగన్వాడీ ,విద్యార్థులతో కలిసి నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేవారు. పాఠశాలలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు గ్రామంలో తగిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గార్లపాటి నిర్మల, ఉపాధ్యాయులు జమాల్ షరీఫ్, కాసీం, శివ శంకర్, రవిబాబు, మంజుస్, మాదురి, భవాని, అంగన్వాడీ టీచర్లు వసంత, లలిత, వివోఏలు కళ్యాణి, మల్లేశ్వరి, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగ్గ ఫలితం దక్కని నేత కార్మికులు

### -బీజేపీ ర్త్రాష మహిళా మోర్చా అధ్యక్షులు శిల్పారెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రఘునాథపురం గ్రామంలో శ్రీ రఘునాథ పద్మశాలి సంగం నందు పద్మశాలి కుల వృత్తి అయిన వస్త్ర తయారీ పైన ఆధారపడి జీవనోపాధి పొందుతున్న మహిళ కార్మికులకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి మర్యాదపూర్వకంగా చేనేత వస్త్రాలతో సత్కరించారు. వారి శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని చెప్పారు. నేతన్న సమస్య గురించి వారికి సంగం తరపున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుజ్జ రామచంద్రం, కటకం నగేష్, బురేలా శ్రీనివాస్, భీమనపల్లి రమేష్, గొట్టిపాముల శ్రీను, పెండం బాలకిషన్, బొద్దుల విజయ్, బాలరాజు, కటకం పావని, బూరెల శ్రీవేణి, భీమనపల్లి రమాదేవి, గుజ్జ కవిత, భోగ మాధురి, మంగలి పెల్లి సునీత బల్ల మాధురి, కటకం కావ్య, కందుల సూజత, గుజ్జ రేణుక, మాడూరి హరిత తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య బదిలీ హా... లేక ఎస్సైపై వేటు హా...?

ప్రభాతవార్త బొమ్మలరామారం:

స్థానిక ఎస్సై ఇటీవల బదిలీపై నెల రోజుల క్రితం వచ్చిన రాఘవేందర్ గౌడ్ గురువారం బదిలీ అయినట్టు విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకి వెళ్తే నెల రోజుల క్రితమే బదిలీపై వచ్చిన రాఘవేందర్ గౌడ్ బదిలీ అవడంతో మండలంలో చర్చ కొనసాగుతుంది. నెలరోజులు కాకముందే బదిలీ అవ్వడంపై మండల ప్రజలు రకరకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొంత సమాచారం కొరకు రాఘవేందర్ గౌడ్‌పై అధికారులు నిగా పెట్టారని, భూతగాదాలలో ఎక్కువ తల దూర్చారని ఆరోపణలు ఉన్నాయని వెలువడంతో అధికారులు పూర్తి సమాచారం తెలుసుకొని వెనువెంటనే సీపీ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ మండల పోలీస్ స్టేషన్ కేటాయించిన చేరవని కూడా తీసుకున్నారని, రాచకొండ పరిధిలో కాకుండా నల్లగొండ లేదా సూర్యాపేట జిల్లాప్‌కు బదిలీ చేసే ఆలోచన ఉన్నట్టు చూస్తున్నారని విశ్వసనీయ సమాచారం. హైదరాబాద్ కూతపేడు దూరంలో బొమ్మలరామారం మండలం ఉండడంతో భూముల రేట్లు విపరీతంగా పెరిగి భూ తగాదాలు కూడా అదే స్థాయిలో పెరిగి పోవటంతో వాటిలో ఎస్సై తనదైన పాత్ర వహించారని, భూ బాధితులు సీపీ ఆఫీస్ అధికారులు ఆశ్రయించారని, దానివల్లే ఈ బదిలీ లేక వేటు జరిగిందని విశ్వసనీయ సమాచారం. బదిలీపై వెళ్లడంతో భువనగిరి రూరల్ ఎస్ఐ లక్ష్మీనారాయణకు బొమ్మలరామారం పీఎస్ బాధ్యతలు ఇచ్చినట్లు సమాచారం....

## వేటకొడవలి చేతబూని బీసీకాలనీలో తిరిగిన వ్యక్తి అరెస్టు

వలిగొండ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ధ్యానబోయిన నాగేష్ తండ్రి వెంకటేశం అనే యువకుడు బుధవారం రాత్రి కొబ్బరి బొండాలు కొట్టే కొడవలి(వేట కోడవలి) చేతబూని కాలనీలో అరుపులు చేస్తూ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేయగా అదే కాలనీకి చెందిన బత్తిని అయోధ్య బాబు ఎందుకు అలా తిరుగుతున్నావూ, ఇంటికి వెళ్లు అని మందలించగా అతనిని బూతులు తిడుతూ చంపుతానని బెదిరించగా అయోధ్య స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా స్పందించిన ఎస్ఐ డి.మహేందర్ లాల్ తన సిబ్బందితో యువకున్ని అదుపులోకి తీసుకొని గురువారం రిమాండ్‌కు పంపించడ జరిగిందని ఎస్ఐ తెలిపారు.



## ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు

### -ఆరోగ్య సేవలపై ఆరా తీసిన ర్త్రాష కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ

### -ఉక్కిరి బిక్కిరికి గురైన వైద్యా ఆరోగ్య శాఖ సిబ్బంది

భువనగిరి ప్రభాతవార్త:

యాదాద్రి జిల్లాలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా జెడ్ ఛోంగ్తూ బృందం ఆకస్మిక తనిఖీలు చేశారు. గురువారం ఆమె తన అనుచర బృందంతో పోచంపల్లి మండల కేంద్రల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, భువనగిరి మండలం అనంతారం ప్రాథమిక ఆరోగ్య కేంరదాలను ఆకస్మిక తనిఖీలు చేసి ప్రజలకు అందుతన్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆమెతో పాటు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్.వి.కర్ణన్, జిల్లా కలెక్టర్ హనుమర్ కే.జెండగేలు ఆసుపత్రుల్లో ప్రత్యేక్షం కావడంతో వైద్యాధిక శాఖ సిబ్బంది తీవ్ర అయోమయానికి గురయ్యారు. పేషెంట్లతో మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు, వారి తల్లులతో మాట్లాడి ఆసుపత్రులలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలలో మందుల నిల్వలు పరిశీలించారు. టి హబ్ ద్వారా నిర్వమిస్తున్న శాంపిల్స్ రిపోర్ట్‌లను పరిశీలించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే బాధ్యలు స్థాయిలో ఉన్న ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆమె హెచ్చరించారు.



# సూర్యాపేట వార్త

## బిజెపి మహిళా మోర్చా నల్లగొండ జిల్లా ఇన్చార్జ్‌గా శోభారెడ్డి

పెన్‌పహాడ్,8ఆగష్టు,ప్రభాతవార్త:



బిజెపి మహిళా మోర్చా నల్లగొండ జిల్లా ఇన్చార్జ్‌గా మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కేసిరెడ్డి శోభారెడ్డి గురువారం ఎంపిక య్యారు. ఇప్పటికే రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న ఆమెకు నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించడం విశేషం. ఈ సందర్భంగా శోభారెడ్డి మాట్లాతూ తన ఎంపికపట్ల సహ కరించిన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డికి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేకి వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డితోపాటు జిల్లా మండల గ్రావాల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఇన్చార్జ్‌గా ఎంపికైన శోభారెడ్డిని పలువురు నాయకులు అభినందించారు. అభినందించినవారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోకల రాములు, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు, మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సంధ్య, గ్రామశాఖ అధ్యక్షులు బొల్లం అరవిందన, గోపగాని కృష్ణకుమార్, సతీష్, తదితరులు ఉన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కలు నాటాలి

మోతె,8ఆగష్టు,ప్రభాతవార్త:



భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా మానవాళి మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ ,ఎంపిడివో ఆంజనేయులు అన్నారు. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిందు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మోతె,8ఆగష్టు,ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషతన కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26వేలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, మహిళా ఉపాధ్యక్షురాలు కంపాటి నాగమణి, ప్రధాన కార్యదర్శి నవీల నాగరాజు, సలహాదారు జలగం తీరుపతయ్య, పరుశురాములు, వీరయ్య, పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నుంచి యువ శక్తిని కాపాడుదాం

### -ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మాదకద్రవ్యాలను నిర్మూలించి యువతరాన్ని కాపాడాలని భువనగిరి పట్టణ ఎస్ఐ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలతో విద్యార్థులు, యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. జీవ పరిణామ క్రమంలో మంచి అలవాట్లు చేసుకోని జీవితంలో మంచి లక్ష్యం కోసం ప్రయాణించాలన్నారు. యువశక్తిని కాపాడుకోవాలంటే మత్తు పదార్థాలు తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల




లావుడియా రాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుకుట్ల శివాని, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గోదా సంపత్, లెక్చరర్స్ గీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### ఎంపీడీవో ఇందిరా

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు జీవకోటికి ప్రాణవాయువు అందించే వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఎంపీడీవో ఇందిరా అన్నారు. ఇంటింట చెట్లు ఊరంతా వనం అయ్యే విధంగా ప్రజలు సహకరించాలని ఆమె గురువారం మండల పరిధిలోని వనమహోత్సవం ఆరెగూడెం, సికిందర్ నగర్ గ్రామాలలో ఇంటింటి ఫీవర్ సర్వే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని, వర్షాలు సకాలంలో పడకపోవడంతో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, ఎంపీవో రాజశేఖర్, పంచాయతీ సెక్రటరీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్స్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్ నింపాలి

### -సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు

*గుండాల ప్రభాతవార్త:*

దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించి గోదావరి నదిజాలాలతో నవాబుపేట రిజర్వాయర్ నింపాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఉగండాల మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జలకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సిపిఎం గుండాల మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి. ఖలీల్, డి. స్వామి, ఎన్. యాదయ్య, సాయిలు, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

*భువనగిరి ప్రభాతవార్త:*



ప్రాథమిక, సామాజిక, జిల్లా స్థాయి ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోంగ్తూ వైద్య అధికారులకు సూచించారు. గురువారం ఆమె రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్. వి. కర్ణన్, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగేతో కలిసి భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశీలించారు. ముందుగా ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ విభాగాన్ని పరిశీలించారు. తరువాత తెలంగాణ డయాగ్నస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్ విభాగాన్ని పరిశీలించారు. సిటి స్కాన్ రూమ్, బయో కెమిస్ట్రీ, పాథలాజికల్ ల్యాబ్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె. గంగాధర్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, డాక్టర్ చిన్నా నాయక్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్, డిప్యూటీ వైద్య అధికారి డాక్టర్ యశోద, వైద్య సిబ్బంది ఉన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

### -వేతనాల పెంపుపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. ఆయన గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఒక రోజు సఫాయి బందు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు గోసంగి పరమేష్ బోగారం వీరస్వామి, ఆడెపు ఇస్తారి, కందుల సుదర్శన్, వేముల విటల్, మారబోయిన అశోక్, గిరిబోయిన పెద్దులు, గంధం వల్ల మదర్ పానుగంటి లక్ష్మీనరసింహ, పల్లె మనమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ విఫ్‌కు వినతిపత్రం అందజేత

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేట న్యూ శాంతి నగర్ బుడగ జంగాల కాలనీ గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కాలనీ సమస్యలపై సందర్శించారు. బేడ బుడగ జంగాల కాలనీ అధ్యక్షుడు సారయ్య, బహదూర్ పేట గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డులలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వెంటనే హామీ స్పందించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సిద్దిరాజు, కుళ్ళ నర్సింహులు, శివ కుమార్, వినయ్, పర్శి నరేష్, వట్టిపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తుర్పాటి అబ్బయ్య, జాషువా, పడతాం యాకోబు, మోతే మల్లయ్య, కళ్లెం బాబు, మోతే దావీదు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో వార్డు కౌన్సిలర్ ప్రత్యేక పూజలు

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో మున్సిపల్ మొదటి వార్డు కౌన్సిలర్ చింతలపణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి గురువారం స్థానిక సాయిబాబా ఆలయంలో పూజలో పాల్గొని అర్చకులు, దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దారపు వంకర్, ఎండీ. బాబా, బోడ నరేష్, సాయిరామ్, గుండు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో స్వచ్ఛదానం

### -పచ్చదనం కార్యక్రమం

### -ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి మున్సిపల్ కమిషనర్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భువనగిరి పట్టణంలోని బంజా రాహిల్స్ లో స్వచ్ఛధానం పచ్ఛధనం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు, చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వవార్డులో మొక్కలు నాటి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎలాంటి సమస్య ఉన్న మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బానోత్ వెంకట్ నాయక్, కూర వెంకటేష్, మాజర్ ఇజజ్, అభిద్ అలీ, ఉపేందర్, అచ్చాలు, మైసయ్య, అంగన్వాడీ ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్ట్ నేత బుద్ధదేవ్ బట్టాచార్య మరణం పార్టీకి లోటు

**జిల్లా కమిటి సభ్యుడు పల్లె వెంకటరెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 8 ప్రభాతవార్త*

సీనియర్ కమ్యూనిస్ట్, మార్క్సిస్ట్ నేత, పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్య మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యు డు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం సిపిఎం పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో మృతి చెందిన బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలలువేసి పార్టీనాయకులు ఘనంగా నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలు కలిగిన కమ్యూనిస్ట్ జాతీయ నేతగా 2000 నుండి 2011వరకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని, పార్టీని అభివృద్ది చేసిన మచ్చలేని నాయకుడు బుద్దదేవ్ భట్టాచార్య అన్నారు. జ్యోతిబస్ తర్వాత సుదీర్ఘకాలం సిఎంగా పని చేసి ఆ రాష్ట్ర ప్రజల మన్ననలను పొందిన నేత అన్నారు. నేటి తరానికి



ఆదర్శ ప్రాయుడైన నేతల్లో బుద్దదేవ్ భట్టాచార్య ఒకరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుసే న్, సిఐటియు నాయకులు శీలం శ్రీను, ఎలక సోమయ్య, నాయకులు రేపాకుల మురళి, పిల్లలమర్రి వెంకన్న, లక్కమళ్ల రత్నం తదితరులున్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు తీర్చాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 8 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. గురువారం ఎంపిడివో కార్యాలయం ముందు ఒకరోజు సమ్మెలో పాల్గొని కార్మికుల సమస్యల మీద డిమాండ్లతో కూడిన వినతిప త్రం సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్‌కు అందించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా పంచాయితీ కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించడంతోపాటు కా ంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయా లని కోరారు. సిబ్బందికి పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాదబీమా, గ్రాట్యుటీ, రిటైర్‌మెంట్



బెనిఫిట్స్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికు ల సంఘం మండల అధ్యక్షుడు షేక్ హసన్‌మియా, కార్మికులు వెంకటరెడ్డి, కస్తాల నాగరాజు, కొండలు, ఎల్లమ్మ, సరిత, శ్రీనివాసరెడ్డి, శ్రీను, కనకయ్య, సిద్దయ్య, అంజయ్య, కాకయ్య, పుల్లయ్య, మట్టయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ

*మేళ్లచెరువు ఆగష్టు 8 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి మేపావత్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కలుష్యాన్ని అరికట్టేందుకు, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, సిమెంట్ పరిశ్రమల కలుషితవాతావరణాన్ని నివారించేందుకు పెద్ద సంఖ్యలో చెట్లను పెంచాలని, స్వచ్ఛదనం- పచ్చదనం



కార్యక్రమాల గురించి, ఆరోగ్య పరిరక్షణ గురించి ఇంటింటికి వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వెంకటేశ్వర్లు, వీరయ్య, జ్యోతి, ఆరోగ్య సిబ్బంది, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## విష జ్వరాలను అరికట్టేందుకు దోమలను నివారించాలి

*మేళ్లచెరువు ఆగష్టు 8 ప్రభాతవార్త*



మండలంలోని రామా ంజనేయ ్తండాలో గురువా ం జరిగిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్ర మాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి చక్కెర రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తండాలోని అన్ని వీధుల్లో దోమలు అధికంగా ఉన్నందున దోమలను నివారి ం దుకు, విష జ్వరాలను అరిక ట్టేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని,తండా ప్రజలంతా సహకరించాలని కోరారు. పురవీధులలో, మురికి కాలువల్లో, గుంతలల్లో, పశువుల కొష్టాలలో పలుచోట్ల నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించారు. దోమలను నివారించేందుకు ఆయిల్ బాల్స్‌ను అన్ని వీధుల్లో, మురికి కాలువల్లో వేశారు. దోమలను పూర్తిస్థాయిలో నివారించేందుకు ముమ్మరంగా దోమల మందును ఫాగింగ్ చేశారు., అన్ని వీధులను పరిశు భ్రపరిచారు. ఈ కార్యక్రమాలలో ఆరోగ్య సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

*మేళ్లచెరువు ఆగష్టు 8 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెం ువులో గురువారం సిపిఎం, సిఐటియు, గ్రామపం చాయితీ కార్మికుల మండల సంఘం ఆద్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయితీ ఉద్యోగులంతా ధరా ్నా నిరసన కార్య క్రమాలు నిర్వహ ించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు మాటా ్లడుతూ గ్రామాల పరిశుభ్రతకు రేయింబవళ్ల పని చేస్తున్న గ్రామపంచాయితీ ఉద్యోగులను, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జివో 51, మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమాలలో సంఘం నాయకులు సాదు వెంకన ్న, అన్నెపంగు వెంకటి, సైదులు, జనిగ వెంకటేశ్వ ర్లు, ఉప్పలమ్మ, సైదా, కిరణ్, ఆనందరావు, గోవిందరాజు, ఉమ, సైదమ్మ, భూలక్ష్మి, దాన కరుణ, రామకోటి, గోపితో పాటు 14 గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాథుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు ఆగష్టు 8 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో శ్రావణ గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవములు, హారతులు, అలంకరణ, అభిషేకములు, దత్తాత్రేయస్వామి వారికి సహస్రనామార్చన, దైవ నామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## పేద మహిళకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 8 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పబ్బిశెట్టి రజిని రవిచంద్రల ద్వితీయ పుత్రుడు పబి ్బశెట్టి క్రిశాంత్ పుట నరోజు సందర్భంగా వాసవి వని తా క్ల బ్ ఆధ్వర్యంలో తిపిరిశెట్టి హరీష్ ప్రవళిక దంపతుల సహకారంతో పేద మహిళ హరిలక్ష్మికి 25 కేజీల బియ్యం, రూ.2 వేల విలువ గల నిత్యావసర సరుకులు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పాల రాంనరేష్, 16వ వార్డు కౌన్సిలర్ కారింగుల విజయమ్మ, ఆవు ల కృష్ణవేణి, ఉదారి నిర్మల, పబ్బతి లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముత్యాలమ్మ పండుగ

*నేరేడుచర్ల ఆగష్టు 8 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని పాత నేరేడుచర్లలో ఈనెల 9న శుక్రవారం ముత్యాలమ్మ పండుగ నిర్వహించడానికి గ్రామ పెద్దలు నిర్ణయించారు. గ్రామంలోని దేవతల విగ్రహాలను, ఆలయాలను, బొడ్రా యిని రంగులు వేసి ముస్తాబు చేశారు. ఈ పండుగ సందర్భంగా బొడ్రాయి, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, దాలంబాలమ్మ, కోట మైసమ్మ, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజనాలకు వెళ్లనున్నారు. మున్సిపాల్టీ ప్రజలందరు పాడి పంటలను, పశువులను, వ్యాపారులను, చదువులను దినదినాభివృద్ధి చేయాలని, నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ఆశీస్సులు అందించాలని, అందరి అనారోగ్యాలను తగ్గించి ఆరోగ్యవంతులుగా చేయాలని లక్ష్యంతో ముత్యాలమ్మ పండుగను నిర్వహిస్తున్నట్లు, ప్రజలందరు భాగస్వాములై గ్రామ దేవతల, ముత్యాలమ్మ ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు కోరారు.

## బుద్దదేవ్ భట్టాచార్య మృతిపట్ల సంతాపం

*నేరేడుచర్ల ఆగష్టు 8 ప్రభాతవార్త*

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, మార్క్సిస్టు పార్టీ జాతీయ నాయకుడు బుద్దదేవ్ భట్టాచార్య మృతిపట్ల గురువారం సిపిఐ నాయకులు సంతాపం తెలిపి నివా ళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కామ్రాజు వెంకట్, సిపిఐ నాయకులు ముత్యాల భాస్కర్, బెల్లంకొండ గోవిందు, మహిళ సమాఖ్య నాయకురాలు నూతనగంటి నర్సమ్మ, రావిరాల భ్రమరాంబ తదితరులున్నారు.

## నేరేడుచర్లలో వన మహోత్సవం

*నేరేడుచర్ల ఆగష్టు 8 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్య క్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో నిర్వహించిన వన మహోత్సవ కార్య క్రమంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత సైదిరెడ్డి, కమీషనర్ ఎడవెల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, షేక్ బాషా, తాళ్లూరి సాయిరాం, కొదమగుండ్ల సరిత, బాణోతు లలిత, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, ఆర్పీలు, పారిశుద్ధ్య సిబ్బంది,ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కుల అందజేత

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూర్‌కు చెందిన పలు కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ నిధుల నుంచి మంజూరైన చెక్కులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పైల సోమిరెడ్డి చేతులమీదుగా గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పైల సోమిరెడ్డి మాట్లాడుతూ .. ఆర్థికంగా వైద్యం అందించుకోలేని కుటుంబాలకు సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు పేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వారి జీవితాలను ఆర్థికంగా కుంటుపడకుండా సహాయ పడుతుందని అన్నారు. చీమల నీలమ్మ భర్త వీరస్వామికు రూ.60వేలు, చెక్కురవ్వ పుష్ప భర్త వెంకటేష్ కుటుంబానికి రూ.60వేల విలువ గల చెక్కును జిల్లా కాంగ్రెస్ నాయకుడు తైలస్యం రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయిని ప్రవీన్‌కుమార్, నాలుగవ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మయాదవ్, ఓబీసీ



మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్, కస్తూరి వీరస్వామి, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొనతం నరేందర్‌రెడ్డి, ఘనగాని అనీలు, జాని, పల్లె భిక్షం, బీసు రవి, గొలుసుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాట్లు పరిశీలన

**తిరుమలగిరి, ప్రభాతవార్త :**



మండలంలోని తాటిపాముల గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ప్రత్యేక లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ అధికారులు గురువారం పరిశీలించారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత గ్రామానికి ప్రత్యేకంగా లైన్ లేకపోవడంతో వారి ఆదేశాలతో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామ్యేలు సహకారంతో గ్రామంలో ప్రత్యేక లైన్‌కు ఎన్ని స్థంబాలు, ఎంత వైరు అవసరం ఉందని పరిశీలించి వెళ్ళారు. పరిశీలనలో విద్యుత్ అధికారులు ఏఈ గోపాల్, లైన్‌మెన్ రాజేష్, కాంట్రాక్టర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ, నాయకులు ఎర్ర యాదగిరి, బోయపల్లి కిషన్, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించిన డీఐఈవో

**తిరుమలగిరి, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయడంతో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భానునాయక్ తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన కళాశాల, వసతి గృహాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ మేరకు తెలంగాణ గిరిజన కళాశాల, వసతి గృహం కళాశాలకు అనువుగా ఉన్నట్లు తెలిపారు. ఆయన వెంట తుంగతుర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజమోహన్‌రావు, అధ్యాపకులు పుల్లయ్య, సంతోష్, గణేష్, మధుకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

–

## పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థికి బీఆర్ఎస్ఎస్ సన్మానం

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మండలంలోని కొండగడప గ్రామానికి చెందిన బుంగ నాగరాజు అనే యువకుడు ఇటీవల టీజీఎస్ విడుదల ఏసిన పరీక్ష ఫలితాలలో పబ్లిక్ హెల్త్ విభాగంలో ఏఈఈగా ఎంపిక కావడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్రశ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాగరాజుకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. నిరుపేద కుటుంబానికి చెందిన నాగరాజును తల్లిదండ్రులు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తూ, ఎంతో కష్టపడి తన చదువును కొనసాగించినందుకు వారి మేలును మరవద్దన్నారు. ఉద్యోగ రీత్యా ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలిమెల నర్సయ్య, అన్నందాసు శంకర్, సురేష్, గణేష్, తల్లిదండ్రులు బుంగ ప్రమీల, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాపులో కొన్న బీరు సీసాలో చెత్త

### -పట్టించుకోని యాజమాన్యం

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**



వనభోజనాల సందర్భంగా బంధువుతో కలిసి సరదాగా మద్యం తాగుదాం అనుకున్న ఓ వ్యక్తికి షాక్ తగిలింది. మండలంలో చౌళ్లరామారం గ్రామానికి చెందిన అవిరెండ్ల లింగమల్లు గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఉగ్రబాల నరసింహా వైన్‌షాపులో బీరు కొనుగోలు చేశాడు. అక్కడే ఉన్న పర్మిట్ రూంలోకి వెళ్ళి ఓపెన్ చేయగా సీసా ఏదో తేడాగా కనిపించింది. దానిని స్పష్టంగా పరిశీలించగా ఆ బీర్ సీసాలో చెత్త ఉండడం గమనించిన యువకుడు ఒక్కసారిగా అవాక్కయ్యాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే వైన్ సిబ్బంది పట్టించుకోకపోగా సంబందిత అధికారులకు ఫోన్ చేస్తే స్పందించలేదని వాపోయారు.

## మొక్కలను పెంచాలి, కాలుష్యాన్ని నివారించాలి

**మేళ్లచెరువు ఆగష్టు 8 ప్రభాతవార్త**

మండలంలోని రేవూరు గ్రామంలో గురువారం జరిగిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూసిమెంట్ పరిశ్రమలు అధికంగా ఉన్నందున శ్రద్ధగా మొక్కలు నాటాలని, పెంచాలని, కాలుష్యాన్ని నివారించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో రోడ్లకు ఇరువైపులా ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, పారిశుద్ధ్య ం, పరిశుభ్రత కార్య క్రమాలను నిర్వహించారు. ఈ



కార్య క్ర ్మాల లో ఆరోగ్య సిబ ్బ ంది, గ్రామ పం చాయితీ సిబ్బ ంది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మండలం అనాయిపురం గ్రామంలో గురువారం స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఫీవర్ సర్వే శానిటేషన్ కార్యక్రమం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి యాదయ్య, ఎంపీడీవో రవళి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి జీ.ఎస్.జోష్ణ, నవీన్, ఏఎన్ఎం అంగన్‌వాడీ టీచర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పైళ్ల యాదిరెడ్డి ఎన్నిక

**మోత్కూరు, ప్రభాతవార్త :**



తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంగా జరగగా మోత్కూరుకు చెందిన పైళ్ళ యాదిఎడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, పట్టణ రైతు సంఘం నాయకులు, ప్రముఖులు శుభాకాం క్షలు తెలిపారు. ప్రకటించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దోమల వ్యాప్తిని అరికట్టండి

### -మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్

**మోత్కూరు, ప్రభాతవార్త :**



స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మోత ్కూరు మున్సిపాలటీ పరిధిలోని వరద కాలువలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత, మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్ ఆధ్వ ర్యంలో దోమల నివారణ కొరకు ఆయిల్‌బాల్స్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పట్టణ ప్రజలు తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వ్యాప్తి అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న, కారుపోతుల శ్రీను, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రవన్‌కుమార్, సానిటేషన్ సూపర్‌వైజర్ వీరస్వామి, చారి పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు భోజనం ఏర్పాటు

**తిరుమలగిరి, ప్రభాతవార్త :**



తిరుమలగిరి మున్సిపాలిటీలోని మండల ప్రాథమిక పాఠశాల అంబేద్కర్ నగర్ (ఎస్సీ కాలనీ)లో గురువారం కందుకూరి బాబు బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈవో శాంతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, నరేష్, వీరేష్, సురేష్, పరుశురాములు, శంకర్, రమేష్, నవీన్, అర్చిత్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించుకోవాలి

మద్దిరాల, ఆగస్టు 8 (ప్రభాతవార్త):

ప్రతి ఒక్కరు ఒకటి నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కుక్కడం ఆవాస ప్రాంతమైన లాఖ్యా తండా రోడ్డు వెంబడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో వారి సమస్యలపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యంలో పెంపొందించే విధంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో యాదగిరి, జడ్పీసీఈవో అప్పారావు, డీఎల్పీవో నారాయణరెడ్డి, డిప్యూటీ సీఈవో శిరీష, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి,



తహసీల్దార్ అమీన్ సింగ్, మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, ఎంపీవో ఇబ్రహీం, ఏపీవో గుండ వెంకన్న, డాక్టర్ నగేష్, మిషన్ భగీరథ ఏఈ అఖిల్, వెటర్నరీ ఆఫీసర్ సుజాత, ముకుంద అవిల్లమల్లు యాదవ్, మద్దెల భిక్షపతి గౌడ్, కోడి శ్రీనివాస్ యాదవ్, జలగం అచ్చయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి పుష్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబు సేవలు మరువలేనివి

మునగాల (ప్రభాతవార్త):



రాంబాబు సేవలు మరువలేనివని రిటైర్డ్ ఉపాధ్యాయులు ఒరుగంటి రవి అన్నారు. గురువారం స్థానిక వాసవి భవనంలో ఇటీవల మృతి చెందిన పెరంబుదూరు రాంబాబు అలియాస్ మెడికల్ షాప్ రాంబాబు సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మునగాల మండలం కేంద్రంలో 25 సంవత్సరాలుగా మెడికల్ షాప్ నిర్వహణ చేపట్టి సేవలందించి వైద్యులతో పని లేకుండా జబ్బులు నయం చేసేందుకు మందులు ఇచ్చి వ్యాధులను నయం చేసేవారన్నారు. దీంతో గ్రామస్తుల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించారన్నారు. దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన మృతి తీరనిలోటు అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి రవి, పందిరి నాగిరెడ్డి, వీరారెడ్డి, ఉప్పుల మట్టారెడ్డి, గంధం సైదులు, లక్ష్మీ నారాయణ, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛధనం - పచ్ఛధనం

నడిగూడెం,ఆగస్టు08, (ప్రభాతవార్త :



మండలంలోని శ్రీరంగాపురం, చాకిరాల గ్రామాలలో గురువారం స్వచ్ఛదనం, పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల నివారణ చర్యలను చేపట్టారు. గ్రామాలలో దోమల బెడదతో ప్రజలు జ్వరాల భారిన పడుతుండడంతో గుర్తించిన అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. రహదారికి ఇరువైపులా గుంతలు తవ్వి మొక్కలను నాటారు. శ్రీరంగాపురంలో గ్రామపంచాయతీ రికార్డులను ఎంపీడీవో సయ్యద్ఇమామ్ పరిశీలించారు. పలు సూచనలు ఇచ్చారు. చాకిరాల గ్రామంలో కూడా మొక్కలను నాటారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అఖిల, పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెల్లబెల్లి గ్రామంలో స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమంలో ఎంపీవో విజయకుమారి పాల్గొన్నారు. మొక్కలను నాటారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, వీరస్వామి, సీఆర్పీ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆవాజ్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

చౌటుప్పల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త

భువనగిరి పట్టణంలో ఆగస్టు 10,11 తేదీల్లో నిర్వహించే ఆవాజ్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఆహ్వాన కమిటీ సభ్యులు మహ్మద్ పాషా, జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.ఇక్బాల్‌లు అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలో శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సదస్సును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నారని, అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ గౌస్, వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు మహ్మద్ ఖముర్దోద్దీన్, ఖాజీ, ఎండి.లతీఫ్, ఎండి.నసీర్, ఎండి.అప్రోజ్, ఎండి.సమీద్, ఎండి.షరీఫ్, ఎండి.జమీర్, ఎండి.జానీ, ఎండి.ఖలీల్ తదితరులున్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చౌటుప్పల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిఫార్సు మేరకు మంజూరు అయిన చెక్కులను గురువారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. నేలపట్లకు చెందిన దబ్బటి రంజిత్‌కు మంజూరు అయిన రూ.32500లు, ఇట్టగోని మల్లేశం కుమారుడికి రూ.19 వేల విలువచేసే చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, గుండు మల్లయ్యగౌడ్, బక్క శ్రీనాథ్, రాము, రాచకొండ భార్గవ్, పాలమాకుల నర్సింహ, యాదయ్య, తడక వెంకటేశం, నరేష్, మహేష్, నరేష్, నర్సింగ్, సంజీవరెడ్డి, వెంకటేశం, నరసింహ, రమేష్, రాజు, గుండు దేవేందర్, శివశంకర్, లింగస్వామి, వెంకటేశం, సంజీవ, శేఖర్ తదితరులున్నారు.

## సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

పెద్దవూర, ఆగస్టు 8 (ప్రభాతవార్త):



ఇటీవల అకాల మరణం పొందిన మిత్రుడు మాందరి సుధాకర్ దశ దినకర్మ రోజున భువనగిరి పూర్వ విద్యార్థులు, తన బీఈడీ క్లాస్‌మేట్స్ కలిసి రూ.1,40,000లను సుధాకర్ ఇద్దరు కుమారులకు పోస్ట్ ఆఫీస్ నందు కిసాన్ వికాస్ పత్ర పాలసీ పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, ఈ ఎఫ్‌డీ పేపర్స్ వారికి అందజేయడం జరిగింది. సకాలంలో స్పందించి సుధాకర్ కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులందరికి ప్రత్యేక ధన్యవాదములు. పూర్వ విద్యార్థుల పక్షాన సైదుల, ఇన్‌స్పెక్టర్, డేవిడ్ రాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సురేష్ పోస్టల్ డిపార్ట్‌మెంట్ , సైదులు ఎలక్ట్రిసిటీ, అంజిబాబు హైకోర్టు అడ్వకేట్, లింగయ్య పంచాయతీ రాజ్ విభాగం మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు సఫాయి కార్మికుల బంద్

పెద్దవూర, ఆగస్టు 8 (ప్రభాతవార్త):



మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని సీఐటియు జిల్లా నాయకుడు బషీర్ అన్నారు. సీఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్త ఒక్కరోజు సమ్మె నిర్వహించడం జరిగింది. పెద్దవూర ఎంపీడీవో ఎంపీడీవో ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు తెలిపారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్‌తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

మద్దిరాల, ఆగస్టు 8 (ప్రభాతవార్త):



మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులుగుజ్జు అవిలయ్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పంపించిన రూ.10వేలను వారి కుటుంబ సభ్యులకు మండల పార్టీ అధ్యక్షులు ఎస్.కె.రజాక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, అక్కిరెడ్డి ఉపేందర్ రెడ్డి, పగిండ్ల వెంకన్న, జిలకర చంద్రమౌళి, గంగవెల్లి రాజేంద్రప్రసాద్, సూరినేని తిర్మల్‌రావు, మారెల్లి యాకయ్య, సురారపు రాజు, సుంచు అవిలయ్య, గొల్కొండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

..నాగం సుధాకర్‌రెడ్డి



**నూతనకల్,8ఆగష్టు,ప్రభాతవార్త:**మండల కేంద్రానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ విచ్చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకరరెడ్డి తెలిపారు.గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి,తహసీల్దార్ కార్యా లయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

# వ్యక్తిగత శుభ్రత ఉంటే 90 శాతం వ్యాధులను అరికట్టవచ్చు

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 8:*

వ్యక్తిగత శుభ్రత ఉంటే 90 శాతం వ్యాధులను అరికట్టవచ్చని నల్లగొండ జిల్లా అడిషినల్ కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. గురువారం హాలియాలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదన - పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొని అయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ముఖ్యంగా ప్రజలకు పారిశుధ్యం , అరోగ్యం గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినట్లైయితే దోమలు వృద్ధి చెందకుండా వ్యాధుల భారీన పడకుండా ఉంటారన్నారు. అదే విధంగా విద్యారిన్దనులకు డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణ, వీధి కుక్కడల బెడదపై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్ఛదనం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపాలిటి కమీషనర్



మున్వర్ అలీ, మున్సిపాల్ మేనేజరి అబ్దుల్ రషీద్, టీఎమ్‌సీ జి.వసంత్‌కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు అఫీసర్ అనూష, అంగన్‌వాడీ టీచర్లు , అశా వర్కర్లు, పాఠశాలల ఉపాద్యాయులు, విద్యార్దినులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టు పనులు పూర్తి చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

## శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త :*

కృష్ణా బేసిన్‌లోని నల్గొండ జిల్లాకు చెందిన సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేశారని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విమర్శించారు. గురువారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గోదావరిపైన ప్రాజెక్టులు త్వరగా పూర్తిచేసి కృష్ణ బేసిన్‌లో నిర్మించే ప్రాజెక్టులపై అశ్రద్ధ చేరశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం కాళేశ్వరంపై చూపిన శ్రద్ధ కృష్ణా బేసిన్‌లో నిర్మిస్తున్న ప్రాజెక్టులపై చూపలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరగా పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేయాలన్నారు. మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు మంచి పరిణామన్నారు. సుంకిశాల అవసరం లేని ప్రాజెక్టు. సుంకి శాల ప్రాజెక్టును నేను గతంలోనే వ్యతిరేకించినట్లు తెలిపారు. గతంలో సుంకిశాల కోసం పెట్టిన ఖర్చు యస్.యల్.బి.సి. ప్రాజెక్టుకు పెట్టి ఉంటే నల్గొండ జిల్లా రైతులకు, ప్రజలకు మేలు జరిగే దన్నారు.



# పండగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

**మొదటి పేజి తరువాయి :**

ఏలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా ఈ సంవత్స రపు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అదికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల విష యమై గరువారం ఆయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వ హించారు. పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని దీనికి సంబంధించి పరేడ్ మైదానంలో ఏర్పాట్లను స్థానిక ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి సందేశానికి సంబంధించిన నోట్స్‌ను ఈ నెల 12 లోగా జిల్లా అధికారులు సిపిఓకు అప్పగించాలని చెప్పారు. పరేడ్ గ్రౌండ్‌లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం చూడాలని మున్సిపల్ కమి షనర్‌ను మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓను అదేవిధంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారి, డిపిఆర్ఓలు సంయుక్తంగా నిర్వహించాలని పరేడ్ గ్రౌండ్ వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓను కార్యక్రమం మొత్తం పూర్తయ్యే వరకు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని టిఎస్ఎస్‌పిడిసిఎల్ అధికారులను ఆయన ఆదేశించారు. వేడుకలలో భాగంగా ఆయా శాఖల ప్రగతిని తెలిపే విధంగా ముఖ్యమైన శాఖలు ప్రత్యే కించి నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన అన్ని పథకాలపై శక టాలను రూపొందించాలని అంతే కాక స్టాల్స్ ఏర్పాటు చేయాలని వీటికి సంబంధించిన పూర్తి వివరాలను సోమ వారంలోగా సమర్పించాలని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఇచ్చే ప్రశంస పత్రాలకు పేర్లను ఈ నెల 13 నాటికి కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. గ్రామస్థాయి నుండి జిల్లా కేంద్రం వరకు పండగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ఏలాంటి పొరపాట్లు అవకాశం ఇవ్వవద్దని అన్నారు. పతాకవిష్కరణలో తప్పనిసరిగా ప్రోటోకాల్ నిబంధనలను పాటించాలని ఎక్కడ తప్పులకు ఆస్కారం ఇవ్వవద్దని పునరుద్ఘాటించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గార్డ్ ఆఫ్ హానర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లపై మాట్లాడారు.



# రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్‌నందులాల్ పవర్

*తిరుమలగిరి, ప్రభాతవార్త :*

రోగులకు ఇబ్బంది కలుగకుండా ఆరోగ్య సిబ్బంది సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆరోగ్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి 24 గంటలు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది లేకుంటే తాను పంపిస్తానని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సిబ్బంది అందించే సేవలను ప్రత్యేక బృందం వచ్చి పరిశీలిస్తారని





అన్నారు. ఆసుపత్రిలో మందులు పరిశీలించి రోగులకు కావాల్సినవి అందుబాటులో ఉన్నాయా.. లేవా అని తనిఖీ చేశారు. అనంతరం తహాసిల్దార్ కార్యాల యాన్ని తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని చెప్పారు. రుణమాఫీలో ఈసీ లేకుండా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మున్సి పాలిటీలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్మన్ శాగంటి అనసూయ రాములు, కమిషనర్ రామదుర్గారెడ్డి, డా.మల్లెల వందన, కౌన్సిలర్ వై.నరేష్, బత్తుల శ్రీను, ప్రియలత, సరిత, శ్రీలత, తహసిల్దార్ జాన్‌మహ్మద్, ఆరోగ్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్ఛదనంలో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ

**మొదటి పేజి తరువాయి :**



స్వచ్ఛదనం-పచ్ఛదం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ కార్యా లయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను పరిరక్షించాల్సిన అందరిపై ఉంద ని అన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఎస్బి సిఐ రాఘవ రావు, ఆర్ఐలు సూరప్ప నాయుడు, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగష్టు 8 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్య క్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్య క్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్య క్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహ మూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## -అన్ని ఏర్పాట్లు త్వరగతిన పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వరరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి విజయ వంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల ద్వారా చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరాలు క్లుప్తంగా అందజేయాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాదవ్, జడ్పీ సీఈఓ వివి అప్పారావు, సిపిఓ కిషన్, డిటిడిఓ శంకర్, డీఈఓ అశోక్, జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్ టిడెంట్ పద్మారావు, తహ సిల్దార్ శ్యాయం సుందర్ రెడ్డి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బుధవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలోని రోగులకు, రాయగిరిలోని సహృదయ అనాధాశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పడదు పార్టీ అధ్యక్షులు కిరణ్, అబ్బగాని వెంకట్ గౌడ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్ గౌడ్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, పుట్ట వీరేష్ యాదవ్, సిలివేరు యేసు, కస్తూరి పాండు, సత్యనారాయణ గౌడ్, పోలా ప్రవీణ్ కుమార్ గౌడ్, సిలివేరు మధు, జనగాం మహేష్, బత్కా అశోక్, పల్లెపాటి రవికుమార్, కొండల్ బాల మల్లేష్, జీన్న నరసింహ, సుభాష్, బొట్టు మల్లేష్, మాకోల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్ల సమ్మె

గుండాల (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో ఒక్కరోజు సమ్మెలో భాగంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల ఉపాధ్యక్షుడు ఇటిక్యాల పరుశరాములు, ఎర్రబెల్లి సోమయ్య, ప్రభాకర్, ఇందిర, వెంకటమ్మ, లక్ష్మి, శ్రీను, యాదయ్య, లింగయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న మత్స్యగిరి టెండర్లు

వలిగొండ (ప్రభాతవార్త):

మండలంలోని వెంకటాపురం గ్రామంలోని మత్స్యగిరి లక్ష్మినర్సింహ స్వామి దేవస్థానంలో వాయిదా పడిన టెండర్లను ఈనెల 12న దేవదాయ ధర్మదాయ శాఖ బొగ్గులకుంట, హైదరాబాద్ కార్యాలయం ధాన్య మందిర నందు నిర్వహించబడుతుంది. కొబ్బరి కాయలు అమ్ముకొనుటకు, తలనీలాలు సమకూర్చు కొనుటకు, కొబ్బరి చిప్పలు సేకరించు కొనుటకు 2024-25 సంవత్సర కాలనికి నిర్వహించు టెండర్లకు ఆసక్తిగల వారు దారావత్తు డీడీలు చెల్లించి టెండర్లో పాల్గొన వచ్చునని ఆలయ ఈవో మోహన్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బోనాల పండుగ

పెన్‌పహాడ్,8ఆగష్టు,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో గురువారం బోనాల పండుగను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, పబ్బతి చంద్రశేఖర్, నరేష్‌ల ఆధ్వర్యంలో బాజా భజంత్రీలు,డిజె చప్పుళ్ల నడుమ ఘనంగా నిర్వహించారు.ముందుగా గ్రామ దేవత బొడ్రాయి వద్ద పూజారి శివ మంత్రోచ్ఛరణలతో కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు బోనమెత్తుకుని గ్రామంలోని సీతారామ చంద్ర దుర్గ మహేశ్వర దేవాలయాల చుట్టు ప్రదక్షణలు చేశారు.అనంతరం ముత్యాలమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు.బోనాల సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లి విరిశాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశయ్య, మాజి జెడ్పీటిసి పిన్నని కోటేశ్వర్‌రావు, బిట్టు కోటయ్య, దొంగరి సోమేశ్వర్‌రావు, ఆర్తి శ్రీనివాస్, గుగ్గిళ్ల సాంసన్,గోపగాని కృష్ణ,మల్లెపల్లి వీరభద్రం,కీత రామకృష్ణ,మాతంగి రవి,చింతమల్ల నవీన్,మహిళలు, యువతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## దత్తాయిపల్లి గ్రా వెటర్నర్ డాక్టర్ వీడ్కోలు సమావేశం

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామ వెటర్నరీ డాక్టర్ జనార్ధన్ బదిలీ అయ్యారు. ఆయన హైదరాబాద్ చర్లపల్లి సెంట్రల్ జైలు వ్యవసాయ క్షేత్రానికి డాక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన డాక్టర్‌గా జి.రామారావు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా గురువారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం డాక్టర్ జనార్ధన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాల్లో మండలంలో పశువులకు సేవలందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్, గోపాలమిత్రాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ ఎద్దు నరసింహ, గ్రామపంచాయతీ కార్యదర్శి బి.నరసింహ, దత్తాయిపల్లి, వేల్పుపల్లి రైతులు గుండా సత్తయ్య, గుండా బిక్షపతి, శ్రీశైలం, గ్రామపంచాయతీ కారోబార్ ఎరుకల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 13న మందికృష్ణ మాదిగ స్వాగత ర్యాలీని విజయవంతం చేయాలి

### -మోత్కుపల్లి నవీన్ కుమార్ మాదిగ

రాజాపేట (ప్రభాతవార్త):



ఈనెల 13న అభినవ అంబేద్కర్, మాదిగల సూర్యుడు, దండోరా దళపతి, మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ, ఏబిసిడి వర్గీకరణ కోసం కృషిచేసి, ఈనెల 13న తెలంగాణ గడ్డపై అడుగుపెడుతున్న సందర్భంగా రాజాపేట మండలంలోని, మాదిగ, మాదిగ ఉపకులాలు, లక్షలాదిగా తరలి, ఘనంగా స్వాగతం పలకాలని, యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగలు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రాము గొల్ల శ్రీనివాస్, ఎమ్మెస్ఎఫ్ జిల్లా నాయకులు, ఎమ్మెస్ఎఫ్ మండల నాయకులు పెద్దోళ్ల సమ్మయ్య, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు, కోయ బాలరాజు మాదిగ, మంద భాను మాదిగ, గంధమాల సురేష్, సిరిపంగ కుమార్, పెద్దల్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం యజ్ఞంలా నిర్వహించాలి

### .ఎస్ఐ పెరిక రవీందర్

పెన్‌పహాడ్,8ఆగష్టు,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించి విజయవంతం చేయాలని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు.గురువారం మండల పోలీస్ స్టేషన్‌లో తన సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని గ్రామీణ స్థాయి అధికారులు తమవంతుగా గ్రామాల్లో ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి భాగస్వాములను చేసినప్పుడే కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎస్ సిబ్బంది ఏఎస్ఐలు రత్నం,రాములు,హెడ్ కానిస్టేబుల్ యాదగిరి,ప్రవీణ్,శ్రీకాంత్,లింగ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## 12 సంవత్సరాలకుపైగా రాజాపేటలో సేవలందిస్తున్న ఏవో మాధవికి సత్కారం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలంలో వ్యవసాయ అధికారిణిగా 12 సంవత్సరాలకుపైగా ఉత్తమ సేవలందిస్తున్న మాధవిని రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ సత్కరించారు. గురువారం రైతు వేదిక భవనంలో రైతుల సమక్షంలో సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మహిళా రైతు శోభ, ఏఈఓలు పాల్గొన్నారు. మాధవి సలహా సూచనల పర్యవేక్షణతో తమకు ఎంతో లాభం కలిగిందని రైతులు ఈ సందర్భంగా ఆమెను కొనియాడారు. రాజాపేట మండలంలో ఆమె సేవలు వెలకట్టలేనివని అన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):



గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ అన్నారు. గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం మోతీరాం తండా, పల్లెపహాడ్, గొల్లగూడెం, రామోజీ నాయక్ తండాల్లోని అంగన్వాడీ స్కూలు, ప్రాథమిక పాఠశాలలు, పల్లెపాడు హెల్త్ సబ్ సెంటర్, గ్రామపంచాయతీలు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మురికిగుంటలో ఆయిల్ బాల్స్ వేయడం, సీజనల్ వ్యాధుల పట్ల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు మనీ ప్రసాద్, ముజీబ్, రోజా, ఏఎన్ఎం కరింబి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

-తుర్కపల్లి మండల కేంద్రంలో

తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ డాక్టర్ రుచిరా విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజయ్య, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఏఎన్ఎం సుహాసిని, హెల్త్ అసిస్టెంట్ జానీ పాషా, ఆశా వర్కర్లు వరలక్ష్మి, వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా బీర్ల అనితను సత్కరించిన కరాటే బాలు

రాజాపేట (ప్రభాతవార్త):



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి అనిత జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గురువారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ లో శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు కరాటే బాలు(నీరటి బాలనర్సయ్య), అదేవిధంగా పాండువల బసవయ్య పాల్గొన్నారు.

## పాముకుంట కార్యదర్శికి యువత సత్కారం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి నజిరుద్దీన్‌ని గురువారం గ్రామ యువకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్నం గణేష్, అంబేద్కర్ శేఖర్, మోజెస్, దినకర్, బాబు, కర్ణకర్, రవిన, పట్నం బాలరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పాఠశాల దశనుండే లక్ష్యంతో పయనించాలి

నూతనకల్,8ఆగష్టు,(ప్రభాతవార్త):

ప్రతి విద్యార్థి పాఠశాల దశనుండే లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా పయనించాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి షేకిమీరా అన్నారు.గురువారం మండల పరిధిలోని గుండ్ల సింగారం కస్తూరిబా గాంధీ పాఠశాలలో బాలరక్షభవన్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు విద్యార్థి దశలో ఆలోచనా విధానం,విద్యార్థి పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలని,లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా భవిష్యత్తు కార్యాచరణ చేసుకోవాలన్నారు. పాఠశాల దశలోనే విద్యార్థి భవిష్యత్తు,సమాజం,తల్లిదండ్రులు,పరిస్థితులు పలు అంశాలపై అవగాహన కలిగి నిర్ణయాలు తీసుకోవాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.మాధవి మాట్లాడుతూ పాఠశాల దశలో తీసుకునే నిర్ణయాలు జీవితంలో పునాదుల్లా ఉండాలన్నారు.చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. రక్షభవన్ అధికారి శ్రీలక్ష్మి,ఉపాధ్యాయురాలు వీరలక్ష్మి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.